RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
PRAJA GONTHUKA NEWS

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 111 పేజీలు: 08 ఆదివారం05అక్టోబర్2025



## డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు

# ఆటో డ్రైవర్లకు గుడ్ న్యూస్

ప్రజా గొంతుక డెస్క్ ఆటో,క్యాబ్ డ్రైవర్లకు రూ. 15 వేలు వారి బ్యాంక్ ఖాతాల్లో నేరుగా జమ చేశారు. రాష్ట్రంలోని 2,90,669 మంది డ్రైవర్ల ఖాతాల్లోకి రూ.436 కోట్లు జమ చేశారు.సభా ప్రాంగణంలో డ్రైవర్లు అందించిన ఖాకీ చొక్కాలను ధరించి సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారుఆటో డ్రైవర్ల కోసం త్వరలోనే ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తాం అని తెలిపారు. 'యాప్ ద్వారా మీకు అవకాశాలు దొరికేలా చేస్తాం. యాప్ ద్వారా వచ్చే ఆదాయాన్ని ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసమే ఖర్చు పెడతాం. అలాగే ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి... ఆటో డ్రైవర్ల భవిష్యత్తును మరింత మంచిగా తీర్చిదిద్దేలా పనిచేస్తాం.అర్హులు ఏ ఒక్కరికి డబ్బులు జమ కాకపోయినా ప్రభుత్వానికి చెప్పండి... అర్హతను బట్టి ఖాతాలో వేస్తాం.'అని సీఎం చంద్రబాబు నాయుడు చెప్పుకొచ్చారు





# మావోయిస్టులు లొంగిపోవాల్సిందే

ప్రజా గొంతుక డెస్క్ మావోయిస్టులతో ఇక చర్చల ప్రసక్తే లేదన్న అమిత్ షా.. లొంగిపోవాల్సిందేనన్నారు. ఆయుధాలు వదిలేసి లొంగిపోయేందుకు ముందుకు వస్తే స్వాగతిస్తామని.. లొంగిపోయిన వారందరికీ పునరావాసం కల్పిస్తామంటూ అమిత్ షా పేర్కొన్నారు. శనివారం ఆయన 'బస్తర్ దసరా లోకోత్సవ్' కార్యక్రమంలో మాట్లాడుతూ.. మావోయిస్టులతో చర్చలు జరిపే అవసరం లేదని స్పష్టం చేశారు.



# ఆర్టీసీకి రూ.110 కోట్ల ఆదాయం

ప్రజా గొంతుక డెస్క్ బతుకమ్మ, దసరా పండగల సందర్భంగా టీజీఎస్ఆర్టీసీ భళే లాభం వచ్చింది. ఈ పండుగల సందర్భంగా నడిపిన ప్రత్యేక బస్సుల ద్వారా రూ.110 కోట్ల మేర ఆదాయం వచ్చిందని యాజమాన్యం వెల్లడించింది.

# యూట్యూబ్ తో 665 కోట్లు సంపాదన

ప్రజా గొంతుక డెస్క్ ఎక్కువ సంపాదించిన వ్యక్తిగా తన్మయ్ భట్ నిలిచాడు. ఇతడి ఆస్తులు ఏకంగా 665 కోట్ల వరకు ఉన్నాయి. ఇదంతా కూడా అతడు యూట్యూబ్ ద్వారా సంపాదించాడు. మిస్టర్ జార్ అనే సంస్థ రూపొందించిన నివేదిక ప్రకారం.. మనదేశంలో అత్యంత రిచెస్ట్ యూట్యూబర్ గా తన్మయ్ నిలిచాడు.ఇతడిని 50 లక్షల మంది అనుసరిస్తున్నారు. ఇతడి వీడియోలు లక్షలలో వ్యూస్ సంపాదించుకుంటాయి. ఫన్నీ అంశాల మీద ఇతడు వీడియోలు రూపొందిస్తుంటాడు. అందులో కంటెంట్ కూడా డిఫరెంట్ గా ఉంటుంది. అందువల్లే ఇతడికి ఈ స్థాయిలో ఫాలోయింగ్ ఉంటుంది. ఈ జాబితాలో రెండవ స్థానంలో టెక్నికల్ గురూజీ ఉన్నాడు. ఇతడి ఆస్తుల విలువ 356 కోట్లు..



# స్థానికంపై కాల్‌సెంటర్ ఏర్పాటు




ప్రజా గొంతుక డెస్క్ ఎన్నికల సందర్భంగా ప్రజలకు వచ్చే సందేహాల నివృత్తి కోసం కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేసింది. ఈ మేరకు ఎన్నికలకు సంబంధించిన సమాచారం, అనుమానాల నివృత్తి కోసం 9240021456కు ఫోన్ చేయాలని శనివారం ఒక ప్రకటనలో సూచించింది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం05అక్టోబర్2025

# పొదెం వీరయ్య ఆధ్వర్యంలో నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లాభద్రాద్రి కొత్తగూడెం జిల్లా,కొత్తగూడెం నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం కొత్తగూడెం క్లబ్‌లోజిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా ముఖ్యులు మాట్లాడుతూ,రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మళ్ళీ సత్తా చాటే సమయం ఆసన్నమైందని,ప్రతి కార్యకర్త నాయకుడు ఏకమై కృషి చేసి పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలి.అనిపిలుపునిచ్చారు.అధ్యక్షులు పొదెం వీరయ్య మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయదలచిన అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం కొత్తగూడెంలో నిర్వహించబడుతుందని తెలిపారు. రేపు ఉదయం అశ్వారావుపేట, మధ్యాహ్నం ఇల్లందు నియోజకవర్గాల్లో కూడా గౌరవ శాసనసభ్యుల ఆధ్వర్యంలో ఈ దరఖాస్తు స్వీకరణ సమావేశాలు జరుగుతాయని పేర్కొన్నారు.అదేవిధంగా పినపాక నియోజకవర్గంలో,మధ్యాహ్నం భద్రాచలం నియోజకవర్గంలో ముగింపు సమావేశాలు మరియు దరఖాస్తుల స్వీకరణకార్యక్రమాలునిర్వహించనున్నట్లు తెలిపారు.ప్రతి జడ్పిటిసి నియోజకవర్గానికి ముగ్గురు సభ్యులను నియోజకవర్గ కమిటీల ద్వారా ఎంపిక చేసి పంపించనున్నట్లు, అలాగే స్థానిక శాసనసభ్యుల సిఫార్సులు కూడా పరిగణనలోకి తీసుకుంటామనిలి వివరించారు.సమావేశం ప్రారంభానికి ముందు దివంగత శ్రీరామ్ రెడ్డి దామోదర్ రెడ్డి గారు అకాల మరణంపై చింతిస్తూ,2 నిమిషాల మౌనం పాటించారు.అనంతరం వేదికపై ఉన్న నాయకులు మాట్లాడి,అభ్యర్థుల దరఖాస్తులు స్వీకరించారు.ఈ సమావేశం లో టీపీసీసీ జనరల్ సెక్రటరీ లు మోతుకూరి ధర్మారావు,నాగ సీతారాములు,టీపీసీసీ సభ్యులు బాల శౌరి,ఏనుగుల అర్జునరావు,తోట దేవి ప్రసన్న, పసుపులేటి వీరబాబు,గడిపల్లి కవిత, కొత్వాల్ శ్రీనివాస్,కోనేరు చిన్ని, యడవల్లి కృష్ణ, బిక్కసాని నాగేశ్వరావు, జలీల్, మొహమ్మద్ ఖాన్, చీకటి కార్తీక్, రామ్ లక్ష్మణ్, సురేష్ నాయక్,గద్దల రమేష్, నూకల రంగారావు తదితరులు పాల్గొన్నారు.



## నాగార్జున సాగర్‌కు కొనసాగుతున్న భారీ వరద ప్రవాహం

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: అక్టోబర్:04నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ డ్యామ్‌కు వరద ప్రవాహం కొనసాగుతున్నది. దీంతో అధికారులు 26 గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. 2,58,707లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా, అంతే మొత్తంలో దిగువకు వెళ్తున్నది. స్పిల్ వే ద్వారా 2,03,502 లక్షల క్యూసెక్కులు వెళ్తుండగా, ఎడమ కాల్వకు 8280 క్యూసెక్కులు, విద్యుత్ కేంద్రానికి 34,185 క్యూసెక్కుల చొప్పున విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుతం 587.40 అడుగులుగా ఉంది. పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.0450 టీఎంసీలకుగాను 305.7464 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది. మరోవైపు జూరాల ప్రాజెక్టుకు 2,63,370 క్యూసెక్కుల వరద వస్తుండగా, 2,58,707 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.



## ప్రైమ్ నైన్ ఛానల్ ప్రజల ఆదరాభిమానాలు పొందటం అభినందనీయం

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుసిఐ మధు కమిషనర్,సంపత్ కుమార్ ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ ప్రజల ఆదరాభిమానాలు పొందుతూ స్థాపించిన అనత్ కాలంలోనే ప్రజల పక్షాన నిలిచిన ప్రైమ్ నైన్ ఛానల్ కు అభినందనలు తెలుపుతున్నట్టు.మధిర రూరల్ సీఐ మధు కుమార్ మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ మధిర ప్రధాన మీడియా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పాగి.బాలస్వామి అన్నారు. ప్రైమరీ ఛానల్30 లక్షల సబ్స్క్రైబర్స్ దాటిన సందర్భంగా మధిర మున్సిపల్ కార్యాలయంలో ప్రైమ్9 రిపోర్టర్ పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై వారు మాట్లాడుతూ వారిదిగా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ప్రైమ్ నైన్ ఛానల్ వారధిగా ఉంటుందని వారు అభినందించారు ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పుష్కరిస్తున్న ప్రైమ్ నైన్ ఛానల్ భవిష్యత్తులో మరింత ఉన్న స్థానానికి ఎదగాలనించారు అనంతరం రిపోర్టర్ పసుపులేటి నాగేంద్ర శ్రీనివాసరావు కేక్ తినిపించే అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మిర్యాల రమణగుప్త ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు మక్క నాగేశ్వరరావు గౌరవ సలహాదారులు మిరియాల శ్రీనివాసరావు పళ్ళబోతులు ప్రసాద్, సహాయ కార్యదర్శి దుబాసి.రాజేష్, ప్రచార కార్యవర్గ సభ్యులు కోన నరసింహారావు, కోట. రవిచంద్ర కోట రాకేష్ తోట సాయి గద్దల కళ్యాణ్,ఇరుగు పుల్లారావు, తదితరులు పాల్గొన్నారు.



## ఐటీ మంత్రి కి దసరా శుభాకాంక్షలు తెల్పిన బొంగునూరి కిషోర్ రెడ్డి

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 04 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్-గండి మైసమ్మ నుండి విజయదశమి (దసరా) పండగ పర్వదినం సందర్భంగా పండగ శుభాకాంక్షలు తెలియజేయడానికి శనివారం తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ను తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడానికి మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హన్మంత్ రావ్ తో కలిసి వెళ్లి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ (రాష్ట్ర) కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యువనాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... అమ్మవారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై ఉండాలని అమ్మవారు అందర్నీ చల్లగా చూడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆనంద్, సొసైటీ చైర్మన్ నరేందర్ రాజు, కుమార్ యాదవ్ లు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి సత్తా చాటడమే మన ఏకైక లక్ష్యం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు నూప రమేష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ బాబా ఫహీం మాట్లాడుతూ మండలంలోని భారతీయ జనతా పార్టీ 12 ఎంపీటీసీ లను జడ్పిటిసి రిజర్వేషన్ ప్రకారం గుర్తించి అన్ని స్థానాలో అభ్యర్థులను ఏర్పాటు చేయడం జరుగుతుంది.అని ఆయన అన్నారు.ఈరోజు నుండి నాయకులు కార్యకర్తలు గ్రామాల్లో నరేంద్ర మోడీ చేస్తున్న సంక్షేమ పథకాలు గ్రామపంచాయతీ కి వచ్చే నిధులు గురించి ప్రజలకు చెప్పాలి.చర్ల మండలంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు అవకాశం ఇవ్వమని మండల అభివృద్ధి కోసం నరేంద్ర మోడీ ఆశీస్సులు ఎప్పుడూ మన మీద ఉంటాయని.అయన అన్నారు. ముందుగా జడ్పీటీసీ ఎంపీటీసీ గ్రామపంచాయతీ ఎన్నికల్లో భారతీయ జనత పార్టీ ఘన విజయాన్ని సాధించేందుకు విధివిధానాల గురించి పార్టీ శ్రేణులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు పార్టీ బలాన్ని గ్రామ స్థాయి నుంచి మరింతగా పెంపొందించుకోవాలని కార్యకర్తలందరూ సమష్టిగా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశం లో జిల్లా కార్యవర్గ సభ్యులు మరియు ఎన్నికల ప్రభారీ గునూరి రమణ.ఎంపీటీసీ ల ఇంచార్జి సరియం ధర్మరాజు.ప్రధాన కార్యదర్శి. ఇర్పా సుబ్బారావు. కార్యదర్శులు. ముత్తారపు శ్రీనివాస చారి. కుప్పా మాధవరావు. చింతూరి విశ్వనాథ్.బంధా మధు.గార రాంబాబు.పి.జోగారావు.పూజారి క్రిష్ణ. చుక్కాశ్రీను.మడి శంకర్.జి అన్నపూర్ణ.తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా అమ్మవారి శోభాయాత్ర



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాచర్ల మండలం ల దసరా మహొత్సవంలో బాగంగా తొమ్మిది రోజులపాటు వివిధ రూపాలలో దర్శన మిచ్చిన సాలబజారు కనకదుర్గమ్మ అమ్మవారి శోభాయాత్ర శనివారం అంగరంగ వైభవంగా సాగింది.స్థానిక చాలా బజార్ లో శ్రీ కనకదుర్గమ్మ శరన్నవరాత్రులు అత్యంత వైభవంగా జరిగాయి.శోభాయాత్ర సందర్భంగా అర్చకుల ఆద్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలునిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని తమ భక్తిశ్రద్ధలను చాటుకున్నారు.శరన్నవరాత్రులు ముగియడంతో శనివారం పురవీధులలో భారీ శోభాయాత్ర నిర్వహించారు. వందల మంది భక్తులు లయబద్ధంగా భక్తి పాటలతో డీజే పాటలతో చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో చర్ల మండల ప్రజలు భక్తులు.విజయ దుర్గ ఉత్సవకమిటీ సభ్యులు గడ్డం సాయి. చింతా సతీష్. గడ్డం సాయి వెల్డింగ్. పోలూరిసతీష్. హరీష్.హర్ష. పోలురి శీను.పూజారిసురేష్.బేతంచర్లసురేంద్ర.మని.ముఖేష్.దేవి.బాను.బబ్లు.బాచి.తులసి.సతీష్ తదితరులు పాల్గొన్నారు

## స్థానిక ఎన్నికల్లో మాదిగలు పోటీ చేయాలి

జనరల్ స్థానాల్లో కూడా పోటీకు సిద్ధంగా ఉండాలి



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుచింతకాని మండలంలో అంబేద్కర్ నాగరాజ్ అధ్యక్షతన మాదిగల ఐక్యవేదిక నిర్వహించడం జరిగింది.ఈ ఐక్యవేదిక ముఖ్య ఉద్దేశం చింతకాని మండలంలోఎస్సీ రిజర్వేషన్ ఉన్నచోట ఎంపిటిసిగా సర్పంచిగా మాదిగలో పోటీ చేయాలని మరియు జనరల్ ఉన్నచోట కూడా పోటీలో నిలబడాలని కోరారు కనీసం ఉప సర్పంచ్ వచ్చేటట్లుగా చూసుకోవాలి గ్రామ స్థాయిలో మండల స్థాయిలో ప్రతి పార్టీలోనూ మాదిగలకు అధ్యక్షతమండల స్థాయి పదవులు ఇవ్వాలని ఇప్పుడు ఎక్కడైతే ఎస్సీ మాదిగలు పోటీ చేస్తున్నారో వారికి నామినేషన్ డిపాజిట్ ఫీజుమాదిగల ఐక్యవేదిక నుంచే కట్టడం జరుగుతుంది.మండల వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు చేయటానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు..ఈ కార్యక్రమం అనంతరం చింతకాని ఎస్ఐ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వీరేంద్ర ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ కార్యక్రమానికి చింతకాని మండల వ్యాప్తంగా ప్రతి గ్రామం నుంచి వివిధ పార్టీల లో ఉన్న మాదిగ నాయకులు పాల్గొనడం జరిగింది.

## హరీశ్ రావుకు దసరా శుభాకాంక్షలు తెలిపిన ప్రిథ్వీరాజ్



ప్రజా గొంతుక న్యూస్ అక్టోబర్ 04దసరా పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ సభ్యులు శ్రీ తన్నీరు హరీశ్ రావు వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేసిన మాదిరి ప్రిథ్వీరాజ్ ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శరెడ్డి కార్పొరేటర్ మెట్టు కుమార్ శ్రీకాంత్ బాలరెడ్డి సోమిరెడ్డి అంజయ్య తదితర బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు ఈ సందర్భంగా హరీశ్ రావు అందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేస్తూ సాంప్రదాయ పండుగలు ప్రజల మధ్య ఐక్యతను ఆనందాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు అలాగే పార్టీ బలోపేతం ప్రజల సమస్యల పరిష్కారం అభివృద్ధి కార్యక్రమాలపై కూడా చర్చ జరిగింది



## కూన శ్రీనివాస్ గౌడ్ కు దసరా శుభాకాంక్షలు తెలిపిన నల్లగుట్ట ఆలయ కమిటీ సభ్యులు

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 04 ( ప్రజా గొంతుక )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో కేకేఎం ట్రస్ట్ చైర్మన్, నల్లగుట్ట లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం అడ్వైజర్ కూన శ్రీనివాస్ గౌడ్ కు ఆలయ కమిటీ సభ్యులు దసరా శుభాకాంక్షలు తెలియజేసారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యుల విజ్ఞప్తి మేరకు నల్లగుట్ట లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానానికి భక్తుల నడక మార్గం కొరకు మెట్లు నిర్మిస్తానని కూన శ్రీనివాస్ గౌడ్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రీ నల్లగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ అముర ఇంద్రసేన గుప్తా, ఆర్ యాదగిరి, ప్రధాన కార్యదర్శి ఎన్ శ్రీరాములు, ఉపాధ్యక్షులు ఈ సురేష్, కోశాధికారి ఎమ్ నర్సింహా రెడ్డి, కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# నీటి ప్రవాహంలో కొట్టుకుపోయిన ఇద్దరు యువకులను రక్షించిన పోలీసు, అగ్నిమాపక సిబ్బంది



ప్రజాగొంతుక (పాపన్నపేట అక్టోబర్ 4)నీటి ప్రవాహంలో కొట్టుకుపోయిన ఇద్దరు యువకులను పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది కాపాడారు.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాలు...హైద్రాబాద్ కూకట్ పల్లికి చెందిన 20మంది యువకులు అమ్మవారి విగ్రహాన్ని నిమజ్జనం చేసేందుకు శనివారం ఏడుపాయలకు వచ్చారు.ఆలయం సమీపంలో ఉన్న చెక్ డ్యాం అవతలి వైపు విగ్రహాన్ని నిమజ్జనం చేశారు.అనంతరం స్నానం చేసేందుకు వినయ్, సాయి అనే ఇద్దరు నదిలోకి దిగారు.ఈ క్రమంలో వినయ్ అనే యువకుడు కాలు జారి నీటి ప్రవాహంలో కొట్టుకుపోతుండగా మరో యువకుడు సాయి కాపాడేందుకు ముందుకు వెళ్లగా ఇద్దరు సైతం ప్రవాహంలో కొంత దూరం కొట్టుకుపోయి నీటి మధ్యలో ఉన్న చెట్లను పట్టుకొని ఆగారు.అక్కడ బిక్కు బిక్కు మంటూ ఉండగా తోటి స్నేహితులు, స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ క్యూఆర్టీ, పోలీసు సిబ్బందితో అక్కడికి చేరుకున్నారు.ఉన్నతాధికారులకు సమాచారం అందించగా డీఎస్పీ ప్రసన్నకుమార్, రూరల్ సీఐ జార్జి, అగ్నిమాపక కేంద్రం అధికారి వెంకటేష్ సిబ్బందితో అక్కడికి చేరుకున్నారు.ఫైర్, పోలీసు సిబ్బంది తాడు సాయంతో నదిలోకి దిగి ఇద్దరిని ఒడ్డుకు తీసుకువచ్చారు.సంబంధీకులకు అప్పగించారు.ఈ సందర్భంగా యువకుల ప్రాణాలు కాపాడిన అగ్నిమాపక, పోలీసు సిబ్బందిని తోటి స్నేహితులు, స్థానికులు అభినందించారు.ఈ సందర్భంగా మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ... నీటి ప్రవాహాల వద్ద ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.నిమజ్జనాలకు కోసం వచ్చే వారు నది ప్రవాహం వైపు వెళ్లొద్దని సూచించారు.పోలీసు అధికారుల సూచనలు పాటించాలన్నారు.పోలీసు, క్యూఆర్టీ టీమ్, అగ్నిమాపక సిబ్బంది, తదితరులున్నారు.

## రానున్న స్థానిక ఎన్నికలకు బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం సంసిద్ధం కావాలి.






ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర టిఆర్ఎస్ పార్టీ ఆఫీసులో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మధిర మండల నాయకులతో సమావేశం అయ్యారు స్థానిక ఎన్నికలకు బిఆర్ఎస్ నాయకత్వం సంసిద్ధం కావాలని అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేయాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలంపై అవగాహన తెలుపుతూ ప్రచారం నిర్వహించాలని గ్రామస్థాయిలో నాయకత్వంతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసుకొని స్థానిక ఎన్నికల నిర్వహణపై సమగ్రంగా చర్చించుకోవాలని సూచించారు. స్థానిక ఎన్నిక నిర్వహణకు గ్రామస్థాయిలో ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మధిర మండల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# నిరుపేదలకు వరం ఉచిత వైద్య శిబిరమన్న ఎమ్మెల్యే




కుత్బుల్లాపూర్ అక్టోబర్ 04 ( ప్రజా గొంతుక )కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్ లో శనివారం "ఇస్మాయిలీ సివిక్" ఆధ్వర్యంలో ఇస్మాయిల్ కౌన్సిల్ ఫర్ సికింద్రాబాద్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... నిరుపేదలకు వరం ఉచిత వైద్య శిబిరం అని అన్నారు.అనేక సంవత్సరాలుగా ఈ ఉచిత వైద్య శిబిరాలతో నిరుపేదలకు వైద్య సేవలు అందిస్తున్న ఇస్మాయిల్ సివిక్ సంస్థకు ప్రత్యేక అభినందనలు తెలియజేసారు. రానున్న రోజుల్లో కూడా నిరుపేదలకు వైద్య సేవలు అందించేందుకు మరిన్ని శిబిరాలను "ఇస్మాయిలీ సివిక్" ఏర్పాటు చేయాలని, వారికి మా సహాయ సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు.ఈ వైద్య శిబిరంలో దాదాపు పదికి పైగా ఆస్పత్రులు పాల్గొని దాదాపు 400 మంది నిరుపేదలకు తమ వైద్య సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపీపీ సన్న కవితాశ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, నాయకులు జంధా కుమార్, సంగీతా రెడ్డి, వేణు యాదవ్, ఇస్మాయిల్ కౌన్సిల్ ఫర్ సికింద్రాబాద్ అధ్యక్షులు ఇక్బాల్ మందని తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 04 అక్టోబర్ 2025.నల్లబెల్లి మండల యువ నాయకులు వర్ణం నర్సింహా రెడ్డి , సాయి ప్రసన్న రెడ్డి గార్ల వివాహం జి.ఆర్.బి కన్వెన్షన్ హాల్ లో జరగగా వారి వివాహ మహోత్సవ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట మాజీ శాసన సభ్యులు శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి.వారి వెంట : ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ రాయుడి రవీందర్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు నాగేల్లి వెంకటనారాయణ గౌడ్, మాజీ ఎంపీపీ నల్ల మనోహర్ రెడ్డి, చెన్నారావుపేట నల్లబెల్లి మండల పార్టీ అధ్యక్షులు బాల్నే వెంకన్న, బానోతు సారంగపాణి, మాజీ జెడ్పిటిసి పత్తి నాయక్ గారు. సొసైటీ చైర్మన్ మురహరి రవి,కౌన్సిలర్లు నాగిశెట్టి ప్రసాద్, బండి రమేష్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అమ్మ రాజేష్, మాజీ ఎంపిటిసి సాయిలు,మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ బోడ మురళి నాయక్,తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారి 67 వ జన్మదినం...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 4 (ప్రజా గొంతుక ) బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు డా.కురువ విజయ్ కుమార్ ఆదేశం మేరకు నేడు జిల్లా బి ఆర్ఎస్ పార్టీ నాయకులు రాము ఆధ్వర్యంలో గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసు పత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేశారు.ఈసందర్భంగా జిల్లా బి ఆర్ఎస్ పార్టీ నాయకులు రాము మాట్లాడుతూ...పాలమూరు బీడు భూములకు జీవం పోసి,నిర్జీవ నేలను పచ్చదనంతో పుల కింపజేసిన గొప్ప నాయకుడు నిరంజన్ రెడ్డి అని అన్నారు.?ఎండిన చెరువులకు జీవజలాలు నింపి,పాలమూరు భవిష్యత్తుకు నూతన కాంతులను తెచ్చిన గొప్ప నాయకుడు నిరంజన్ రెడ్డి విద్యార్థి నాయకుడిగా తన రాజకీయ జీవితం మొదలై, తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ గారికి వెన్నంటే తోడుగా ఉంటూ ఆత్మీయ సహచరుడిగా,తెలంగాణ ఉద్యమంలో నిరంజన్ రెడ్డి అగ్రభాగాన నిలిచారు..పేదల పక్షాన నిలిచిన నిరంజన్ రెడ్డి గారు ?ప్రజాసేవలో తన ప్రస్థానం నిరాటంకంగా కొనసాగాలి అని,వారి అలుపెరుగని కృషి తరతరాలకు స్ఫూర్తినివ్వాలని వారు నిండు నూరేళ్లు జీవించి పాలమూరు ప్రజలకు మరింత సేవ చేసే శక్తి ఆ బాగవంతుడుని కోరుకున్నారు

## స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి





ప్రజా గొంతుక న్యూస్ /మాదిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుప్రతి గ్రామంలో బీజేపీ అభ్యర్థి పోటీలో ఉండాలిఅసెంబ్లీ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరావు రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లు దృష్టిలో పెట్టుకొని బీజేపీ మండల అధ్యక్షులు తాళ్లూరి మౌనిక సురేష్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా ఎలక్షన్ ప్రబారి మట్ట దుర్గ ప్రసాద్ రెడ్డి మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరావు ఎలక్షన్ ప్రబారి కో కన్వీనర్ మందపల్లి పాపారావు సమక్షంలో బోనకల్ మండల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్స్ లో అన్ని ఎంపీటీసీ, జడ్పీటీసీ మరియు గ్రామ పంచాయతీ, వార్డ్ నెంబర్స్ గా స్థానాలలో పోటీ చేయాలని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు బోళ్ళ బిక్షపతి తాళ్లూరి సురేష్ మందపల్లి పాపారావు దొంత రాధాకృష్ణ కాలసాని పరుశురాం మరిదు పరశురాముడు వజ్రాల మల్లాచారి, బంధం నాగేశ్వరరావు దోరగాని కృష్ణ బంధం వెంకటేశ్వర్లు, వేల్పుల కృష్ణ, మామిళ్ళ కోటేశ్వరరావు పెంట్యాల ప్రవీణ్, బుల్లి పోగు నరేష్ బెజవాడ నాగ శివాజీ డి.వి.రామారావు బోయినపల్లి గోపాల్ పాపినేని మోహన్ రావు దొంతే బోయిన వెంకట్రావు చెన్నకేశ ఐతం రాజు మరిదు రామారావు మరియు కార్యకర్తలు పాల్గొన్నారుఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బోళ్ళ బిక్షపతి, తాళ్లూరి సురేష్ మందపల్లి పాపారావు దొంత రాధాకృష్ణ కాలసాని పరుశురాం మరిదు పరశురాముడు వజ్రాల మల్లాచారి, బంధం నాగేశ్వరరావు దోరగాని కృష్ణ బంధం వెంకటేశ్వర్లు, వేల్పుల కృష్ణ మామిళ్ళ కోటేశ్వరరావు పెంట్యాల ప్రవీణ్, బుల్లి పోగు నరేష్ బెజవాడ నాగ శివాజీ డి.వి.రామారావు బోయినపల్లి గోపాల్ పాపినేని మోహన్ రావు, దొంతే బోయిన వెంకట్రావు, చెన్నకేశ ఐతం రాజు, మరిదు రామారావు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం05అక్టోబర్2025



# ఘనంగా అలాయ్ బలాయ్ కార్యక్రమం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,అక్టోబర్ 4:మెదక్ జిల్లా.శివంపేట మండలం,దంతాన్ పల్లి గ్రామంలో దసరా పర్వదినం సందర్భంగా పద్మశాలి అలయ్ బాలయ్ కార్యక్రమం సంఘం అధ్యక్షులు గజేందుల నర్సింలు ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమం మెదక్ జిల్లా పద్మశాలి అధ్యక్షులు మ్యాకలా జరాములు ,ప్రధాన కార్యదర్శి గడ్డం కమిటీ సభ్యులు కుల పెద్దలు భారీగా మహిళలు పాల్గొని విజవంతం చేయడం జరిగింది.



# శ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న డి.ఎస్.పి

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 4 (ప్రజా గొంతుక) జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ఆదిశిలా క్షేత్రం శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని శనివారం గద్వాల డిఎస్పి మొగులయ్య దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ నిర్వహకులు ఘనంగా స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు నిర్వ హించారు. అనంతరం స్వామి వారి శేష వస్త్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నందీకర్ ,పట్వారి అరవిందరావు తదితరులు పాల్గొన్నారు.దేవాలయం దర్శించుకున్న డీఈవోశ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయాన్ని శనివారం జోగులాంబ గద్వాల జిల్లా విద్యాశాఖ అధికారిగా నియమితులైన విజయలక్ష్మి దేవాలయాన్ని సందర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమెకు ఆలయ అర్చకులు స్వాగతం కలిపి దేవాల యంలో అర్చనలు నిర్వహించి స్వామివారి శేష వస్త్రం అందజేశారు.

# ప్రజావాణి కార్యక్రమము తాత్కాలికంగా రద్దు



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 4 (ప్రజా గొంతుక):జడ్పిటిసి, ఎంపిటిసి, గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికల సందర్భంగా, ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయిన అనంతరం యధావిధిగా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఇట్టి విషయాన్ని ప్రజలు గమనించి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి వచ్చి అసౌకర్యానికి గురికాకూడదని తెలియజేశారు.

# సమ్మేళనానికి ఆహ్వాన పత్రిక గురువుల కి...





. మండల విద్యాధికారి జి.సురేష్ , రిటైర్డ్ జిహెచ్ఎంసి కృష్ణమూర్తి

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 4 (ప్రజా గొంతుక):జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని రేపు జరగబోయే సమ్మేళనానికి పూర్వం విద్య నేర్పిన గురువుల గారికి ఆస్వానా పత్రిక అందజేశారు. అందజేసిన వారిలో వినయ్ కుమార్, ప్రదీప్, వీరేష్, తదితరులు ఉన్నారు.

# శ్రీ స్వయంభు శ్రీకృష్ణ స్వామి దేవస్థానం నందు అన్నదాన



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 4 ( ప్రజా గొంతుక)... జోగులాంబ గద్వాల జిల్లామల్దకల్ మండలం సద్దలోని పల్లి గ్రామంలో శ్రీ స్వయంభు శ్రీకృష్ణ స్వామి దేవస్థా నం నందు ప్రతి అమావాస్య శనివా రం రోజున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు. మరియు దేవస్థాన చైర్మన్ పురేందర్ ఆధ్వర్యంలో అన్నదాతల నుండి ఈ సౌకర్యాన్ని కల్పిస్తూన్నారు. అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని భావిం చి సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగ కుండా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నారు. నేడు అన్నదాత ఇటిక్యాల మండల%శీ% బుడ్డారెడ్డిపల్లి గ్రామానికి చెందిన రామకృష్ణ తండ్రి చిన్న సాయన్న స్వామివారికి మొక్కు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో అన్నదాన కమిటీ సభ్యులు, అర్చకులు కృష్ణయ్య, పాండురంగ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# యాదవులే కాబోయే పాలకులు

## యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు మేకల రాములు యాదవ్.





మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి బోడుప్పల్,అక్టోబర్ 04, బోడుప్పల్ లోని రాములు యాదవ్ నివాసంలో ఈస్ట్ బోడుప్పల్ యాదవ సంఘం నాయకులు కలిసి దసరా శు భాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాములు యాదవ్ మాట్లాడుతూయాదవ హక్కుల పోరాట సమితి: లక్ష్యాలు, పోరాటాలుయాదవ హక్కుల పోరాట సమితి అనేది యాదవ (గొల్ల, కురుమ) కమ్యూనిటీ యొక్క సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ హక్కుల కోసం కృషి చేస్తున్న ఒక జాతీయ స్థాయి సంస్థ. అని ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో ఈ సమితి క్రియాశీలకంగా ఉంది, అని యాదవుల అభ్యున్నతి కోసం ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావడంలో ప్రధాన పాత్ర పోషిస్తుందని తెలిపారు.ఈ సమితి యొక్క ప్రధాన లక్ష్యాలు, డిమాండ్లుయాదవ కార్పొరేషన్ ఏర్పాటు: యాదవ కమ్యూనిటీ ఆర్థికంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందడానికి ఒక ప్రత్యేక యాదవ కార్పొరేషన్ను ఏర్పాటు చేయాలని ఈ సమితి గట్టిగా డిమాండ్ చేస్తోంది. కార్పొరేషన్‌కు ప్రతి బడ్జెట్‌లో ? 5000 కోట్ల వరకు నిధులు కేటాయించాలని కోరారు. రాజకీయ ప్రాధాన్యత రాష్ట్రంలో యాదవ జనాభా దామాషా ప్రకారం, వివిధ రాజకీయ పార్టీలు చట్టసభల్లో (అసెంబ్లీ, మండలి) యాదవులకు తగినన్ని సీట్లు కేటాయించాలని, అదే విధంగా నామినేటెడ్ పదవులు, మంత్రి పదవులు ఇవ్వాలని తెలిపారు. ఈస్ట్ బోడుప్పల్ యాదవ సంఘం అధ్యక్షుడు కొండ ఐలయ్య మాట్లాడుతూజాతీయ అధ్యక్షుడు మేకల రాములు యాదవ్ నాయకత్వంలో ఈ సమితి క్రియాశీలకంగా పనిచేస్తూ, "యాదవులే కాబోయే పాలకులు" అనే నినాదంతో కమ్యూనిటీలో రాజకీయ చైతన్యాన్ని తీసుకురావడానికి ప్రయత్నిస్తోంది. అని తెలిపారు.యాదవ కమ్యూనిటీకి సామాజిక న్యాయం, విద్య, ఉద్యోగాలలో మెరుగైన అవకాశాలు, రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలనే లక్ష్యంతో ఈ సమితి పోరాటాన్ని కొనసాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ శ్రీకృష్ణ యాదవ సంఘం అధ్యక్షులు ఐలయ్య యాదవ్, మాజీ అధ్యక్షులు నర్సింగ్ యాదవ్,ఉపాధ్యక్షులు వీరేష్ యాదవ్,రిపోర్టర్ వెంకన్న యాదవ్,మురళీమోహన్ యాదవ్,రాజు యాదవ్, సత్తయ్య యాదవ్,అమూల్య మల్లికార్జున్ యాదవ్,కృష్ణ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.



# పక్కృతి వనం వల్ల కాలనీ వాసులకు తప్పని తిప్పలు.

సమస్య పరిష్కరించడానికి హామీ ఇచ్చిన తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్. శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,అక్టోబర్ 4:మెదక్ జిల్లా. మండల కేంద్రమైన శివంపేట దుర్గ భవాని నగర్ ప్రకృతి వనం చాలా ఇబ్బందికరంగా మారింది అక్కడ ఉన్న చెట్లపై కోతులు కూర్చుని చిన్నపిల్లలను కరవడం చాలా ప్రమాదకరంగా మారింది.కోతుల వల్ల చాలా భయంభ్రాంతులకు గురవుతున్నామని కాలనీవాసులు ఇబ్బందికరంగా ఉన్న ప్రకృతి వనం సమస్యను పరిష్కరించాలని గ్రామపంచాయతీ వద్ద వచ్చి సెక్యూరిటీ రమాదేవికి విన్నపించారు. కాలనీకి చెందిన కోవూరి శంకర్ కుమార్తెకు కోతులు శు క్రవారం రోజున సాయంత్రం కరవాడముతో సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లడం జరిగింది. రాత్రి వేళలో అక్కడ నుండి వెళ్లాలంటే చాలా ఇబ్బందికరంగా భయంగా ఉందని కాలనీవాసులు తెలిపారు. వెంటనే కాలనీ వాసులతో గ్రామపంచాయతీ సెక్రటరీ వచ్చి ప్రకృతి వనం సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.



# స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలి

మండల అధ్యక్షులు కలగూర రాజ కుమార్ భీమారం మండల ప్రజా గొంతుక ప్రతినిధి చంద్రశేఖర్ నాంపల్లి:స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండి.. పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చిన భీమారం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కలగూర రాజ్ కుమార్, భీమారం మండలం,బిఆర్ఎస్ పార్టీ కి ప్రజాధారణ ఉందని ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ పార్టీ తరపున ఎవరినీ అభ్యర్థిగా నియమించిన అందరూ సమిష్టిగా కృషి చేసి పార్టీ అభ్యర్థిని గెలిపించాలని తెలిపారు.. ఈ ఎన్నికల నుంచి గ్రామా, మండల స్థాయిలో ఎటువంటి గ్రూపు, వర్గాలు లేకుండా పనిచేసి అత్యదిక సంఖ్యలో మన పార్టీ అభ్యర్థులు విజేతలు అవ్వడానికి కష్టపడాలని, అధికార కాంగ్రెస్ పార్టీపై ప్రజలు తిరగపడుతున్నారు కనుక వాళ్ళు గ్రామాలలో కనపడితే నిలదీసే పరిస్థితి ఉంది, ఎన్నికలలో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్న ఈ ప్రభుత్వానికి తమ ఓటు ద్వారా బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.. , కాంగ్రెస్ బాకీ కార్డును విడుదల చేసిన విషయం తెలిసిందే కాబట్టి ఇట్టి కార్డును గ్రామములో అందరికి అందించాలని కోరారు.. ఈ కార్యక్రమం లో మండల పార్టీ ఇంచార్జి రాజేశ్వర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సమ్మయ్య రాము లచ్చన్న మధునయ్య, శ్రీకాంత్ ,ప్రణీత్, రాజకుమార్ పరుషోత్తం రమేష్ తిరుపతి మణిదీప్ తదితరులు పాల్గొన్నారు



# స్థానిక సంస్థల ఎన్నికల్లో లౌకిక ప్రజాస్వామ్య శక్తులతో కూటమి

మతతత్వ శక్తులను చిత్తు చేయాలని పిలుపుగ్రామాలలో ప్రజా సమస్యలపై పోరాడాలని సూచన ప్రజా గొంతుక. శంషాబాద్ శంషాబాద్: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో లౌకిక ప్రజాస్వామ్య పార్టీలతో కలిసి పోటీ చేస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య వెల్లడించారు.శనివారం శంషాబాద్ పట్టణంలోని విస్తా హోటల్ కాన్ఫరెన్స్ హాల్లో సిపిఐ జిల్లా కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పల్నాటి యాదయ్య అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా పాలమకుల జంగయ్య మాట్లాడుతూ, "రాబోయే జెడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికల్లో ప్రజాస్వామ్య, లౌకిక శక్తులతో కలసి కూటమిగా పోటీ చేసి మతతత్వ శక్తులను ఓడించాలి. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని రక్షించాల్సిన అవసరం ఉంది" అని అన్నారు.అలాగే గ్రామాలలో సిపిఐ కార్యకర్తలు ప్రజా సమస్యల మీద పోరాడుతూ ప్రజలకు చేరువ కావాలని సూచించారు. మతతత్వ రాజకీయ పార్టీలను ఓడించడం ద్వారానే ప్రజాస్వామ్య బలపడుతుందని ఆయన స్పష్టం చేశారు.ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర నాయకులు పుస్తకాల నర్సింగ్ రావు, పానుగంటి పర్వతాలు, కే.రామస్వామి, ఓరుగంటి యాదయ్య, బుద్ధుల జంగయ్య, టి.రామకృష్ణ, ఎం.డి.పైమేద తదితరులు పాల్గొన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.శ్రీను, వడ్ల సత్యనారాయణ, ఎం.ఏ.రియాజ్, ఆర్.యాదగిరి, నీలమ్మ, మండల కార్యదర్శులు భారతరాజు, నరసింహ, కె.నరసింహ రెడ్డి, ఎస్.మల్లేష్, నర్రగిరి, ఎం.సత్తిరెడ్డి, పి.సుధీర్, కె.శ్రీనివాస్, ఎం.డి.సైకిల్, బి.నరసింహ, కె.రాజు, కావలి సురేష్, బాలయ్య, కాటంరాజు తదితరులు హాజరయ్యారు. జిల్లా సమితి సభ్యులు కే.చందు యాదవ్, దత్తు నాయక్, మక్బుల్, మంజుల, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

ప్రజా గొంతుక / మల్యాల అక్టోబర్ 04మల్యాల మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో మండల స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా %గ్లుజ%. ప్రభారీ పాదం శివరాజ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులదే గెలుపని,ఏ ఎన్నికలు వచ్చిన బీజేపీ అభ్యర్థులదే హవా అని అన్నారు.స్థానిక ఎన్నికల్లో బీజేపీ అధిక ఎంపీటీసీ స్థానాలు గెలుచుకుని ఎంపిపి స్థానాన్ని కైవసం చేసుకుంటుందని తెలిపారు.అదేవిధంగా జడ్పిటిసీ స్థానాన్ని కూడా గెలుచుకుంటుందని తెలిపారు. టిక్కెట్లు ఎవరికి వచ్చిన కార్యకర్తలు అందరూ కూడా సమిష్టిగా పనిచేయాలని సూచించారు. పార్టీ విజయానికి కార్యకర్తలు వెనుకంజ వేయకుండా పనిచేయాలని అన్నారు.పార్టీ కి వ్యతిరేక విధానాలకు పాల్పడితే వారిపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బొబ్బిలి వెంకటస్వామి యాదవ్. సంగని రవి కొడదెల రాజన్న బొట్ల ప్రసాద్ కేల్లేటి రమేష్, సామ మహిపాల్ . కట్కం లత. అవదుర్తి రమ.శక్తి కేంద్రం ఇంచార్జి లు,బూత్ కమిటీ అధ్యక్షులు,ఎంపీటీసీ, జడ్పీటీసీ ఆశావహులు, కార్యకర్తలు పాల్గొన్నారు




# శ్రీ మారుతి యూత్ ఆధ్వర్యంలో దుర్గా దేవిమండపంవద్దమహాయజ్ఞం

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) అక్టోబర్:04:: మద్దూరు న్యూస్::మద్దూరు మండలం, గాగిళ్ళాపుర్ గ్రామం, శ్రీ మారుతి యూత్ ఆధ్వర్యంలో అంగరంగ వైబవంగ, దుర్గా దేవి అమ్మవారు తొమ్మిది రోజులుగా పూజలందుకుంటూ కొనసాగుతున్న నవరాత్రోత్సవాల్లో భాగంగా శనివారం మండపం ముందు, దుర్గా మాత మాల ధారణ భక్తులతో, మరియు బోయిని శ్రీకాంత్ స్రవంతి దంపతులు, నారదాసు మహేందర్ స్రవంతి దంపతులతో, మహా యజ్ఞ కార్యక్రమాన్ని అర్చకులు పానిగంటి తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ మారుతి యూత్ కమిటీ సభ్యులు బోయిని గణేష్, బండి వెంకటేష్, నారదాసు సాయికిరణ్, అజయ్, మరియు మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-1 లో అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్‌గా ఉద్యోగం పొందిన రాహుల్ ను అభినందించిన ఎమ్మెల్యే నాగరాజు గారు...



ప్రజా గొంతుక వర్ధన్నపేట పేద కుటుంబం నుంచి కష్టాలు ఎదుర్కొంటూ, పట్టుదలతో చదువుకొని అంచలంచలుగా ఇంతటి ఉన్నతమైన ఉద్యోగాన్ని సాధించడం గర్వకారణం..రాహుల్ కు శాలువా కప్పి సత్కరించి, మరింత ఉన్నతమైన స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించిన ఎమ్మెల్యే నాగరాజు గారు... గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 43వ డివిజన్ పరిధిలోని మామునూరు గ్రామానికి చెందిన గాలి విజయలక్ష్మి %--% రవికుమార్ దంపతుల కుమారుడు గాలి రాహుల్ గ్రూప్-1 లో అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్‌గా ఉద్యోగం పొందిన సందరరేగా నేడు గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారిని మర్యాదపూర్వకంగా కలిశారు...ఈ సందరరేగా ఎమ్మెల్యే నాగరాజు గారు మాట్లాడుతూ %--%"పేద కుటుంబం నుంచి కష్టాలు ఎదుర్కొంటూ, పట్టుదలతో చదువుకొని అంచలంచలుగా ఇంతటి ఉన్నతమైన ఉద్యోగాన్ని సాధించడం గర్వకారణం. ఈ విజయంతో తల్లిదండ్రులకు మాత్రమే కాకుండా, మామునూరు గ్రామానికి, వరంగల్ జిల్లాకు, తెలంగాణ రాష్ట్రానికే పేరు ప్రఖ్యాతలు తెచ్చారు" అని అభినందించారు.గౌరవనీయ ఎమ్మెల్యే నాగరాజు గారు గాలి రాహుల్‌కు స్వీట్ తినిపించి శాలువా కప్పి సత్కరించి, మరింత ఉన్నతమైన స్థానాలకు ఎదగాలని ఆకాంక్షలు తెలిపారు. అలాగే ఉన్నత స్థాయికి చేరే విధంగా కష్టపడి కుమారుడిని చదివించిన తల్లిదండ్రులు ఇద్దరినీ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు....ఈ సందరరేగా 43వ డివిజన్ కార్పొరేటర్ ఈదురు అరుణ - విక్టర్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....






# పురుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్య.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలక ృష?) అక్టోబర్:04:: మద్దూరు న్యూస్:: పురుగుల మందు తాగి ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మద్దూరు మండలం వల్లంపట్ల గ్రామంలో చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి మద్దూరు ఎస్.ఐ షేక్ మహబూబ్ తెలిపిన వివరాల ప్రకారం, వల్లంపట్ల గ్రామానికి చెందిన నారదాసు శ్రీకాంత్ (27) వ్యవసాయ మరియు కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడని, అతని తండ్రి 23 సంవత్సరాల క్రితం మరణించాడని, శ్రీకాంత్ ఈ మధ్యకాలంలో తన సొంత ఇంటి నిర్మాణ పనులు చేపట్టగా, ఇంటి నిర్మాణానికి అసరమగు ఖర్చుల నిమిత్తం తన వద్ద ఉన్న డబ్బు సరిపోకపోవడంతో, అప్పు కోసం అతనికి తెలిసిన వారి దగ్గర మరియు గ్రామస్తుల దగ్గర అడగగా, ఎక్కడ అప్పు పుట్టకపోవడంతో, అతను మనస్థాపానికి గురై శుక్రవారం రోజు సాయంత్రం సమయాన తన ఇంట్లో ఎలుకల మందు తాగి, ఆ విషయాన్ని తన తల్లి అంజమ్మకు తెలియజేయగా, వెంటనే ఆ తల్లి 108 కి కాల్ చేసి అంబులెన్స్ ద్వారా చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్లారని, చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స నిమిత్తం సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, చికిత్స పొందుతు శు క్రవారం రాత్రి శ్రీకాంత్ మ ృతి చెందినట్లు సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రి వైదులు తెలియజేశారని, తన తల్లి నారదాసు అంజమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు మద్దూరు ఎస్.ఐ షేక్ మహబూబ్ పేర్కొన్నారు.

# శ్రీ భక్త మార్కండేయ శివాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో బతుకమ్మల నిమజ్జనం ఘనంగా



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అచ్చంపేట శ్రీ భక్త మార్కండేయ శివాలయంలో గత పది రోజులుగా జరిగిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు శనివారం ముగిశాయి. పూజలందుకున్న అమ్మవారిని, బతుకమ్మలను నేడు ఘనంగా నిమజ్జనం చేశారు. మహిళ సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మలను ఊరేగింపుగా తీసుకెళ్లి, కోలాటాలు ఆడి ఉత్సాహంగా నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందరరేగా ఆలయ అధ్యక్షులు వనం పర్వతాలు, పద్మశాలి సంఘం అధ్యక్షులు కోట కిషోర్, మహిళ సంఘం అధ్యక్షురాలు దాసపత్రి శకుంతల, చిలువేరు ధనరాజ్, కర్నాటి రాములు, పులిజాల రమేష్, దాసు శ్రీనివాసులు, వేణు, నారాయణ, నర్సింహ, సుధాకర్, జగదీశ్వర్, నాగరాజు, పరమేష్, రమేష్, నవీన్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.




# గండీడ్ మండలంలో ఘనంగా డా. వెన్న ఈశ్వరప్పగారిజన్మదినవేడుకలు

గండీడ్ అక్టోబర్ 4 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల బిజెపి కార్యాలయంలో మండల నాయకుల ఆధ్వర్యంలో డా. వెన్న ఈశ్వరప్ప గారి పుట్టినరోజు వేడుకలు జరిగాయి. ఈ సందరరేగా మండల నాయకులు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.డా. వెన్న ఈశ్వరప్ప గారిని నాయకులు శాలువా, గజమాలతో సత్కరించి, ఆనందోత్సాహాల మధ్య కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ వేడుకలో రాష్ట్ర సీనియర్ నాయకులు జి. శీనన్న, ఏవి రాములు, మాజీ ఎంపీపీ కొమ్మిరి లక్ష్మయ్య, మండల అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, జిల్లా నాయకులు శంకర్ నాయక్, మండల ఓబిసి మోర్చా అధ్యక్షులు చాకలి బాలయ్య, మండల ఉపాధ్యక్షులు మల్కయ్య, భద్రేశ్వర్, మాజీ మండల అధ్యక్షులు ప్రభు నాయక్, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు సంతోష్ నాయక్, ఎంపిటిసి వెంకటేష్ ,వివిధ గ్రామాల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు




# రక్తదానం చేసిన యువకులు

ప్రజా గొంతుక / మల్యాల అక్టోబర్04 జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మల్యాల కేంద్రానికి చెందిన వ్యక్తికి అత్యవసర పరిస్థితిలో రక్తకణాలు అవసరం కావడంతో మల్యాల రక్తదాతల గ్రూప్ ద్వారా సమాచారం అందుకున్న మల్యాల మండల రక్తదాత పులి సంకీర్త్ గౌడ్ మరియు అతని స్నేహితుడు దిలీప్ (జగిత్యాల) అనే ఇద్దరు యువకులు వెంటనే స్పందించి జగిత్యాల వెళ్లి రక్తకణాలు అందించినారు. ఈ సందరరేగా వీరికి మల్యాల బ్లడ్ డోనార్స్ నుండి ప్రత్యేకమైన ధన్యవాదాలు వీరిని పలువురు అభినందించారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం05అక్టోబర్2025

# విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం ప్రజల వద్దకు అధికారులు



8వ వార్డులో వోల్టేజ్, విద్యుత్ అంతరాయంపై స్పందన విరిగిన కరెంట్ పోల్‌కి కొత్త స్తంభం ఏర్పాటు హామీ ప్రజా గొంతుక. శంషాబాద్: ప్రజా సమస్యలను నేరుగా విని వెంటనే పరిష్కారం చూపే దిశగా విద్యుత్ శాఖ అధికారులు ముందడుగు వేశారు. శంషాబాద్ మున్సిపాలిటీ 8వ వార్డులో నెలకొన్న తక్కువ వోల్టేజ్, తరచూ విద్యుత్ అంతరాయం, విరిగిన కరెంట్ పోల్ సమస్య వంటి సమస్యలను స్థానిక ప్రజలు అధికారుల ద ృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర‌రేగా యువ నాయకుడు తోకల మురళీ క ృష?, స్థానికులు రమేష్, దస్తగిరితో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో విద్యుత్ అధికారులను కలిశారు. వార్డులో పాత విద్యుత్ వైర్లు కారణంగా తరచూ లో వోల్టేజ్ సమస్యలు వస్తున్నాయి. దాంతో విద్యార్థులు చదువుకోవడంలో, వ్యాపారాలు నడపడంలో, ఇళ్లలో విద్యుత్ పరికరాలను వినియోగించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. సమస్యలను తొలగించేందుకు కొత్త వైరింగ్‌తో పాటు విరిగిన కరెంట్ పోల్ స్థానంలో కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. విద్యుత్ శాఖ అధికారులు ప్రజల ఆవేదనను శ్రద్ధగా విని సానుకూలంగా స్పందించారు. "ప్రజల సమస్యలు మా ద ృష్టికి వచ్చిన వెంటనే చర్యలు తీసుకుంటాం. తక్కువ వోల్టేజ్ సమస్యతో పాటు విరిగిన పోల్ సమస్యను కూడా పరిష్కరిస్తాం. త్వరలోనే పనులు పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తాం" అని విద్యుత్ ఏఈ హామీ ఇచ్చారు. ఈ సందర‌రేగా యువ నాయకుడు తోకల మురళీ క ృష? మాట్లాడుతూ, "మన వార్డులో పాత విద్యుత్ వైర్లు, విరిగిన పోల్ కారణంగా నెలలుగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడు అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరిస్తామని చెప్పడం సంతోషకరం. త్వరలోనే ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని నమ్ముతున్నాం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను నేరుగా వివరించారు. ప్రజల విన్నపానికి అధికారులు వెంటనే స్పందించడం వారిలో సంత ృప్తిని కలుగజేశారు.

# అనుమానస్పదంగా వ్యక్తి మృతి



వలిగొండ ప్రజా గొంతుక వలిగొండ మండల పరిధిలోని దుప్పలి గ్రామ మధిరఎర్రకాల్వ గ్రామానికి చెందిన గండల గణేష్ గురువారం వలిగొండ మండల పరిధిలోని అప్పారెడ్డిపల్లి గ్రామానికి చెందిన భార్య తల్లి ఇల్లయిన అత్తగారింటికి వెళ్లి భార్యతో తగాధపడి అదే రాత్రి హైదరాబాదులో తాను నివాసం ఉంటున్న ఇంటికి వెళ్లి ఉరివేసుకొని చనిపోయాడు. శుక్రవారం రాత్రి అనుమానస్పదంగా మ ృతి చెందడంతో పలు అనుమానాలు ఉన్నాయని మ ృతుని కుటుంబ సభ్యులు, భార్య కుటుంబ సభ్యులు మ ృతి పై విచారణ చేపట్టి తమకు న్యాయం చేయాలని విలేకరులకు తెలిపారు.

# కల్వల గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల

## ప్రత్యేక పూజల్లో చిలువేరు సమ్మయ్య గౌడ్




55 మంది గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు టీషర్ట్స్ అందజేసిన సమ్మి గౌడ్ ప్రజాగొంతుక /కేసముద్రం/ అక్టోబర్/ 4 కేసముద్రం మండలం కల్వల గ్రామం లో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గత ఏడు సంవత్సరాల నుండి భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న అమ్మవారి ఉత్సవాల కమిటీ ఆహ్వానం మేరకు కమిటీ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు,సోదరీమణులు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు జిన్నా కిరణ్, ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్,కోశాధికారి మేకపోతుల మనీష్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి గండి బబ్బి,కమిటీ సభ్యుల తో కలిసి జై భవాని మాత ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు చిలువేరు సమ్మయ్య గౌడ్. అనంతరం కమిటీ సభ్యుల కోరిక మేరకు 55 టీ షర్టులను బహుగకరించి వచ్చే ఏడాది భవాని మాత ప్రతిమను ఇప్పిస్తానని వారికి మాటిచ్చారు. ఈ సందర‌రేగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ...ఆ జగన్మాత మాత ప్రత్యేక పూజలలో పాల్గొనే చక్కటి అవకాశం నాకు కల్పించినందుకు ఆ జగన్మాతకు అదేవిధంగా కమిటీ సభ్యులందరికీ నా తరపున ప్రత్యేక క ృతజ్ఞతలు తెలియజేస్తున్నానని,ఆ తల్లి కల్వల గ్రామ ప్రజలను,యువతను ప్రతి ఒక్క కుటుంబాన్ని సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో పాడి సంపదలతో సంపన్నులు అయ్యే విధంగా తల్లి ఆశీర్వాదం ఉండాలని కోరుకున్నారు. అదేవిధంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ... మా ఆహ్వానం మేరకు పిలిచిన వెంటనే మా పై ప్రేమతో మా గ్రామం పై ఉన్న మక్కువతో పూజల్లో పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని ఆ జగన్మాత ఆశీస్సులు సమ్మయ్య గౌడ్ కి వారి కుటుంబ సభ్యులకి ఎల్లవేళలా ఉండాలని వారి ఆశయాలు ఆ తల్లి నెరవేర్చాలా చూడాలని ప్రజలందరికీ అండగా ఉండడమే కాకుండా తనను ఉన్నత స్థాయికి చేరే విధంగా ఆ తల్లి ఆశీస్సులు ఉంటాయని అన్నారు కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సభ

వెంకటాపురం అక్టోబర్ (4) ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ సతీష్ : ములుగు జిల్లా, వెంకటాపురం మండల కేంద్రంలో, ఈరోజు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ముఖ్య కార్యకర్తలు మరియు కార్యకర్తలు పార్టీ అభిమానులు సొసైటీ ఫంక్షన్ హాల్ లో అందరూ సభకి విచ్చేసి మన ముఖ్య అతిథులు తెల్ల వెంకట్రావు గారు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ గారు, ముఖ్య అతిథులుగా విచ్చేసి. అలాగే మండల కాంగ్రెస్ నాయకులు డిసిసి సొసైటీ చైర్మన్ చిడెం మోహనరావు రావు గారు వెంకటాపురం మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ మరియు చిడెం శివ మన్యం సునీల్ విచ్చేసి పార్టీ నాయకులు ముఖ్య కార్యకర్తలతో రానున్న ఎంపీటీసీ మరియు జెడ్పిటిసి ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పార్టీ అభ్యర్థులను నిర?యించాలని పార్టీ దిశా నిర్దేశం చేశారు. అలాగే పోటీ చేయాలనుకునే ఆశావాహులకు వారికి ఫారాలు ఇచ్చి వారి వ్యక్తిగత వివరాలు నింపి పార్టీకి అందించవలసిందిగా కోరారు. పార్టీ వారి వివరాలను పునర్ చర్చించి పార్టీ తుది నిర?యం తీసుకుంటుందని అన్నారు. పార్టీ నిర?యించిన అభ్యర్థికి కార్యకర్తల వాళ్ళ మద్దతును అందించి పార్టీ బలోపేతానికి క ృషి చేయాలని ప్రతి గ్రామంలో వాడవాడలో కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన పథకాల గురించి వారికి అవగాహన కల్పించాలని వారు ఇచ్చిన పథకాలు సన్న బియ్యం పంపిణీ ఇందిరమ్మ ఇల్లు మహిళలకు ఉచిత బస్సు రైతు భరోసా ఉచిత కరెంటు ప్రజలకు అందించిన పథకాలను మరిన్ని ప్రతి పల్లెకు చేసే విధంగా మన వారిని మన వారిని ఎంచుకోవడం వల్ల మనకు ఇంకా అభివ ృద్ధి చెంతకు చేరే విధంగా క ృషి చేయాలని పార్టీ ముఖ్య నాయకులు విచ్చేసిన అభ్యర్థులు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలి



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు క్లస్టర్ ఇన్చార్జిలకు దిశా నిర్దేశం చేసిన మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ అధ్యక్షతన ఏబిసిడి క్లస్టర్ ఇన్చార్జిల సమావేశం నిర్వహించటం జరిగింది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ జడ్పీటీసీ అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా పని చెయ్యాలి అని క్లస్టర్ ఇన్చార్జిలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర‌రేగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రివర్యులు గౌరవనీయులైన మల్లు భట్టి విక్రమార్క ఆదేశం మేరకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మధిర మండలంలో అన్ని జడ్పిటిసిలు ఎంపీటీసీలు గెలిపించుకోవటం కోసం ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని సూచించారు. పార్టీ కోసం పని చేసిన వారిని స్థానికంగా మంచి అభ్యర్థులను చూసి ఎన్నికల బరిలో నిలపాలి అన్నారు. ప్రజా ప్రభుత్వం లో మహిళల సంక్షేమానికే పెద్దపీట వేస్తున్నామని ప్రజా ప్రభుత్వం మహిళల పేరుతోనే అనేక సంక్షేమ పథకాలకు అమలు చేస్తుందన్నారు. గ ృహజ్యోతి పథకం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి ఉచితంగా 200 యూనిట్లు నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తున్నామని మహిళలు రాష్ట్రంలో ఎక్కడ బస్సు ప్రయాణం చేసినా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామన్నారు. పిల్లలు చదువుకోవడానికి మంచి కళాశాలలు కట్టిస్తున్నామని అభివ ృద్ధి శరవేగంగా జరుగుతోందన్నారు. అందులో భాగంగా రోడ్లు డ్రైనేజీలను పార్కులను విద్యుత్తు దీపాలను ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. మహిళలను అన్ని విధాలా ఆదుకోవాలని వారికి అండగా నిలవాలనీ పావలావడ్డీ బకాయిలు చెల్లించామని ఆయన తెలిపారు. అభివ ృద్ధి పథకాలు గ్రామ గ్రామాన ఇంటికి వివరించి కాంగ్రెస్ పార్టీ గెలిచేలా క ృషి చేయాలి అని అన్నారు. ఈ సమావేశంలో ఏబిసిడి క్లస్టర్ ఇన్చార్జులు దుంప వెంకటేశ్వర రెడ్డి ఆయిలూరి సత్యనారాయణ రెడ్డి అద్దంకి రవికుమార్ నిడమనూరు వంశీక ృష? పులిబండ్ల చిట్టిబాబు చిలివేరు బుచ్చిరామయ్య సంపసాల రామక ృష? మొదలవారు పాల్గొన్నారు.




# సిరిపురం విద్యుత్ సబ్ స్టేషన్ నందు నూతన బ్రేకర్ ఏర్పాటు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండల పరిధిలో గల సిరిపురం సబ్ స్టేషన్ లిఫ్ట్ ఫీడర్ నుండి సిరిపురం లిఫ్ట్ కు మరియు కలకోట బ్రాహ్మణపల్లి రాపల్లి గ్రామాలకు సరఫరా అవుతున్న విద్యుత్తును ప్రత్యామ్నాయంగా కలకోట సిరిపురం లిఫ్ట్ ఫీడర్లు గా విడదీస్తూ సుమారు 8 లక్షల రూపాయల వ్యయంతో నూతన బ్రేకర్ ను ఖమ్మం సర్కిల్ ఎస్ ఇ ఇనుగుర్తి శ్రీనివాసాచారి ప్రారంభించారు. దీనితో ప్రస్తుతం ఒకే బ్రేకర్ మీద సిరిపురం లిఫ్ట్ కు మరియు కలకోట బ్రాహ్మణపల్లి రాపల్లి గ్రామాలకు సరఫరాతున్న విద్యుత్తును ప్రత్యామ్నాయ నూతన బ్రేకర్ ఏర్పాటుతో ఈ రెండిటిని విడదీసి అంతరాయం లేని విద్యుత్ సరఫరాను అందించుటకు అవకాశం ఏర్పడినది. సిరిపురం సబ్ స్టేషన్ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో వైరా డివిజన్ డిఈ బండి శ్రీనివాసరావు మధిర సబ్ డివిజన్ ఏడిఈ ఎం. అనురాధ మధిర రూరల్ సెక్షన్ ఏ ఈ ఎస్. మైథిలి మరియు ఇతర విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# కాంగ్రెస్ పార్టీలో చేరిన వివిధ పార్టీల నాయకులు





చౌటుప్పల్ :( ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించడం జరిగినది. నాగవరం ఎంపిటీసీ పరిధి కాంగ్రెస్ పార్టీ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బొమ్మ మైసయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ యొక్క సమావేశానికి కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజక వర్గం ఇంచార్జ్ పబ్బు రాజుగౌడ్ మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి మాజీ జెడ్పిటీసీ చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు వరకాంతం జంగారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరైనారు. అదేవిధంగా సురుగు శ్రీను దేవలమ్మ నాగారం కాంగ్రెస్ పార్టీ గ్రామ ఇన్చార్జీలు బాబా షరీఫ్ కానుగు శేఖర్ ముదిరాజ్ పాల్గొన్నారు చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ ఎంపీటీసీ ఎన్నికలలో గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ ప్రతి ఒక్కరు సమిష్టిగా పనిచేసే ఎంపీటీసీ స్థానాన్ని కైవసం చేసుకోవాలని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కానుకగా ఇవ్వాలని ఆయన తెలియజేశారు.మునుగోడు నియోజకవర్గం ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్ మాట్లాడుతూ దేవలమ్మ నాగారం ఎంపీటీసీ గెలవడానికి అనేక అవకాశాలు ఉన్నాయని ఆ అవకాశాన్ని జారవిడుచుకోవద్దని తెలిపారు.అందరు సమిష్టిగా ప్రచారంలో పాల్గొని ఎంపీటీసీ స్థానాన్ని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మీద బాధ్యత ఉన్నదని తెలియజేశారు.మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకులు ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ దేవనమ్మ నాగారంలో వరుసగా మూడుసార్లు కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ సీటు గెలవడం జరిగింది. కాబట్టి ఈసారి కూడా తప్పకుండా ఎంపీటీసీ స్థానం తీసుకోబోతున్నాం కాబట్టి గ్రామ ప్రజలతో మమేకమై ప్రతి ఒక్కరిని కలుస్తూ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కార్యకర్తలు క ృషి చేయాలని తెలియజేశారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు వరకాంతం జంగారెడ్డి మాట్లాడుతూ మన గ్రామంలో ఎంపీటీసీ స్థానం గెలవడానికి అనేక అవకాశాలు ఉన్నాయని పోటీలో ఎవరు ఉన్నా వారికి మనమందరం సమిష్టి నిర?యంతో గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉన్నదని అన్నారు.ఈ యొక్క ఎంపీటీ స్థానాన్ని గెలుచుకొని మన ప్రియతమ నాయకులు మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కానుకగా ఇవ్వాల్సిన బాధ్యత మన అందరి పైన ఉన్నదని,రాబోవు కాలంలో శాసనసభ్యులు రాజగోపాల్ రెడ్డి సహకారంతో మన గ్రామాన్ని అభివ ృద్ధి చేసుకోవలసిన అవసరం చాలా ఉన్నదని వాటన్నింటినీ ద ృష్టిలో పెట్టుకొని ప్రతి కార్యకర్త ఎన్నికలలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ స్థానాన్ని కైవసం చేసుకుని నాగారంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని కోరారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్,బిఎస్పీ నాయకులు బొమ్మ అనిల్, చీమకండ్ల గాలయ్య,కుంటి స్వామి,బొమ్మ నవీన్,బొమ్మ శివశంకర్,పెద్దబొమ్మ శివ కుమార్,వంటెద్దు నిఖిల్,యశ్వంత్,కుంటి వెంకటేష్,బొమ్మ వంశీ,బొమ్మ రాకేష్,మానుపాటి జగన్,ఎచూరి క్రాంతి లను మండల నాయకుల సమక్షంలో చేరికలు జరిగాయి.నాగారం ఎంపిటీసీ స్థానం కాంగ్రెస్ కంచుకోట ఈ ఎన్నికలలో కూడా అత్యధిక మెజారిటితో గేలోపించుకోవాలని మండల నాయకులు కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు,మాజీ ఎంపిటీసీలు,ప్రజా ప్రతినిధులు మండల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారని కాంగ్రెస్ పార్టీ గ్రామ ప్రధాన కార్యదర్శి బొంగు సాయి కుమార్ తెలిపారు.

# 20 లీటర్ల నాటు సారా పట్టివేత

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (అక్టోబర్ 4) : హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని గంగిరేణి గూడెం గ్రామంలో 20 లీటర్ల గుడుంబా పట్టుకున్నట్టు ఎస్సై పరమేశ్వర్ తెలిపారు వివరాల్లోకి వెళితే గంగిరేణి గూడెం గ్రామంలో ఎస్సై పరమేశ్వర్ సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు గ్రామంలో బానోతు రమేష్ గుడుంబా అమ్ముతున్నట్లు తెలియడంతో వారి ఇంటికి వెళ్లి చూడగా రమేష్ గుడుంబా అమ్ముతూ కనిపించడంతో పంచనామా నిర్వహించి 20 లీటర్ల నాటు సారను స్వాధీనం చేసుకొని రమేష్ పై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నట్లు మండలంలోని చుట్టుపక్కల గ్రామాలలో ఎవరైనా గుడుంబా అమ్మితే తనకు తెలియజేయగలరని ఒకవేళ ఎవరైనా ప్రభుత్వ నిషేధిత గుడుంబా నమ్మినచో కఠిన చర్యలు, జైలు శిక్షలు తప్పవని ఎస్సై పరమేశ్వర్ సూచిస్తూ హెచ్చరించారు.

# వండే లీగ్ లో ఆర్య హరినాథ్ విజృంభన

జట్టు విజయంలో యువ స్పిన్నర్ మాయాజాలం రెండు మ్యాచ్లో మొత్తం 8వికెట్లు తీసిన ఆర్య హరినాథ్ కుత్బుల్లాపూర్,హైదరాబాద్ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్ సీఏ) ఆధ్వర్యంలో జరుగుతున్న సీ-డివిజన్ లీగ్ పోరులో ఆడమ్స్ లెవెన్ టీం అజాద్ టీం పై భారీ విజయం సాధించింది. మంగళవారం (ఆర్ సీఆర్ ) క్రికెట్ గ్రౌండ్ లో జరిగిన మ్యాచ్ లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆడమ్స్ లెవెన్ 40 ఓవర్లలో 189/10 పరుగులు చేసింది. లక్ష్య చేదనలో అజాద్ టీం యువ స్పిన్నర్ ఆర్య హరినాథ్ (4/25 )బౌలింగ్ లో హ్యాట్రిక్ వికెట్స్ తో రాణించడంతో అజాద్ టీం 39 ఓవర్ల లో 112 పరుగులకే ఆలౌట్ అయ్యింది.ఇక బుధవారం మార్క్ క్రికెట్ గ్రౌండ్ లో జరిగిన మ్యాచ్ లో అభినవ్ కోల్ట్స్ టీం ఆడమ్స్ లెవెన్ టీం పై 5పరుగులతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన అభినవ్ కోల్ట్స్ టీం 45ఓవర్లలో 149/10 పరుగులు చేసింది. లక్ష్య చేదనలో యువ స్పిన్నర్ ఆర్య హరినాథ్ (4/15 )బౌలింగ్ దాటికి ఆడమ్స్ లెవెన్ జట్టు 40 ఓవర్ల లో 144 పరుగులకే ఆలౌట్ అయ్యింది. జట్టు విజయంలో కీలకపాత్ర పోషించిన ఆర్య హరినాథ్ ను లీగ్,టీం సభ్యులు అభినందించారు..బౌలింగ్ తో అద్దరగొట్టిన యువ స్పిన్నర్ ఆర్య హరినాథ్ కు మంచి భవిష్యత్తు ఉందని పలువురు ప్రశంసలు తెలియజేస్తున్నారు..




# సిపిఎం అభ్యర్థులను గెలిపించండి




సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు క ృషా?రెడ్డి పిలుపు చౌటుప్పల్: (ప్రజా గొంతుక న్యూస్) జరగబోయే సర్పంచ్, ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని క ృషా?రెడ్డి పిలుపునిచ్చారు.శనివారం రోజున కందాల రంగారెడ్డి స్మారక భవనం నందు చౌటుప్పల సిపిఎం మండల జనరల్ బాడీ సమావేశం మండల కార్యదర్శివర్గ సభ్యులుతడక మోహన్ అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా క ృషా?రెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఇప్పటివరకు ప్రజాప్రతినిధులుగా సిపిఎం ప్రాతినిథ్యం వహించిన గ్రామాలలో, మండలాలలో ఎలాంటి అవినీతికి తావులేకుండా గ్రామాల, మండలాల సమగ్రాభివ ృద్ధి ధ్యేయంగా పనిచేశారని అన్నారు. నిరంతరం గ్రామాల్లో ఉన్న రైతులు, వ్యవసాయ కూలీలు, వ ృత్తిదారులు, కార్మికుల పక్షాన వారి సమస్యల పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలలో ముందుండి పని చేశారని తెలిపారు. జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు డబ్బుకు, మద్యం, అమలుకాని హామీలకు మోసపోకుండా నిరంతరం ప్రజల సమస్యలే ఎజెండాగా పని చేస్తున్న సిపిఎం అభ్యర్థులను అదేవిధంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యదర్శి వర్గ సభ్యులు మండల కమిటీ సభ్యులు మాజీ ప్రజాప్రతినిధులు జిల్లా మండల ప్రజా సంఘాల నాయకులు శాఖ కార్యదర్శిలు గ్రామ కమిటీ సభ్యులు మహిళలు డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రజలు సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కోరుతున్నారు. ఈ సమావేశానికి సిపిఎం మండల కార్యదర్శి గంగాదేవి సైదులు జిల్లా కమిటీ సభ్యులు రాగిరికిష్టయ్య మండల కార్యదర్శి వర్గ సభ్యులు చింతల సుదర్శన్ బోయ యాదయ్య మండల కమిటీ సభ్యులు అంతటి అశోకు ఆదిమూలం నందీశ్వర్ పొట్ట శ్రీను పల్లె మధు క ృష? కొండే శ్రీశైలం జక్కిడి దేవేందర్ రెడ్డి చెరుకు లక్ష్మమ్మ నాయకులు కందాల రవీందర్ రెడ్డి జక్కిడి రాంరెడ్డిశాఖ కార్యదర్శిలు కొంతం శ్రీనివాస్ రెడ్డి కాసం వెంకటేశం రత్నం శ్రీకాంత్ నేరడి మహేష్ కడగంచిరాజు పల్లె జంగయ్య బాలగోని బాలరాజు పల్సం శంకరయ్య మాజీ ఎంపీటీసీలు బత్తుల శంకర్ బద్దం అంజయ్య మానే సాలయ్య మారగోని మారయ్య పగిళ్ల శశిరేఖ యాట ముత్యాలు మదారి కాసం జంగయ్య పక్కీరు పెంటా రెడ్డి తగరం ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి దసరా శుభాకాంక్షలు

శేరిలింగంపల్లి ప్రతినిది, అక్టోబర్ 04 (ప్రజాగొంతుక) : దసరా పండుగ సందఠరేగా %ూూజ% చైర్మన్ ఆరెకపూడి గాంధీని ఆయన నివాసంలో కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, ఉప్పలపాటి శ్రీకాంత్ లు పలువురు ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి దసరా పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ గౌడ్, రఘునాథ్ రెడ్డి, నాయకులు మారబోయిన రాజు యాదవ్, జనార్దన్ రెడ్డి, అక్తర్, ప్రసాద్, చింతకింది రవి, కొండల్ రెడ్డి, నగేష్, ఓ.వెంకటేష్, నరేందర్ బల్లా, బాబు తదితరులు పాల్గొన్నారు.




# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు

ఎస్సై పరమేశ్వర్ ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (అక్టోబర్ 4) : హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని మాందారి పేట క్రాస్ వద్ద శనివారం సాయంత్రం ఎస్సై పరమేశ్వర్ వాహన తనిఖీలు మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు ఈ సందఠరేగా వారు మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడుపుతే చట్టరీత్యా చర్యలు తప్పవని ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కారు నడిపేవారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపినచో చట్టరీత్యా కఠిన చర్యలు ఉంటాయని వాహనదారులుకు ఎస్సై సూచించారు.




# తెలంగాణ సంస్కృతికి ప్రతీక మన బతుకమ్మ

ప్రజా గొంతుక న్యూస్/ రాయికల్ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మీయ పండుగ బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా సద్దుల బతుకమ్మను రాయికల్ మండలంలోని కుమ్మరి పెల్లి, రామాజీపేట, చెర్ల కొండాపూర్, అల్లిపూర్,భూపతిపూర్,బోర్న పెల్లి తదితర గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. సంప్రదాయ వస్త్రధారణలో మహిళలు, యువతులు బతుకమ్మలను పూలతో అలంకరించి, ఊరంతా ఊరేగించారు.సాయంత్రం వేళ గ్రామ దేవాలయాలు, పంచాయతీ మైదానాలు, పాఠశాల ప్రాంగణాల్లో సమూహాలుగా చేరి బతుకమ్మ పాటలు పాడుతూ ఆటపాటలతో సంబరాలు జరిపారు. ఆ తరువాత అక్కరబియ్యం, పప్పులు, జొన్నపిండితో చేసిన సద్దులను బతుకమ్మతో పాటు సమర్పించారు.చివరగా గ్రామ శివార్లలోని చెరువులు, వాగుల వద్ద బతుకమ్మలను నిమజ్జనం చేశారు. సద్దుల బతుకమ్మ సందఠరేగా గ్రామాల్లో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.

# సీనియర్ జర్నలిస్ట్ సుభాష్ గౌడ్ నివాళులు

ప్రజా గొంతుక ప్రతినిధి / హనుమకొండ (అక్టోబర్ 4) వరంగల్ జిల్లా ఏబీఎన్ సీనియర్ జర్నలిస్ట్ నాయకపు సుభాష్ గౌడ్ ప్రథమ వర్ధంతి కార్యక్రమం హన్మకొండ బీమారం సదానందకాలనీ లోని డివిఆర్ గార్డెన్ లో శనివారం జరిగింది. తెలంగాణా వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(టీడబ్ల్యూజెఎఫ్)జాతీయ కౌన్సిల్ మెంబెర్ అనంతుల రమేష్ గౌడ్ కీ. శే. సుభాష్ గౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ జర్నలిస్ట్ లు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు గౌడ్, పొగాకు అశోక్ గౌడ్, తోటకూరి రాందాస్ గౌడ్, కెంచ కుమారస్వామి, బుచ్చయ్య గౌడ్, సదానందం గౌడ్, శ్రీనివాస్ గౌడ్, తిరుమలేష్ గౌడ్, సాంబయ్య గౌడ్, మల్లేశం గౌడ్, గంగాధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
ఆదివారం05అక్టోబర్2025

# సగర సంఘం రాష్ట్ర అధ్యక్షునికి అరుదైన గౌరవం.....







శేఖర్ సగర కు డాక్టరేట్ అవార్డ్ ను ప్రధానం చేసిన అమెరికా కాలిఫోర్నియా గ్లోబల్ యూనివర్సిటీ... శేరిలింగంపల్లి ప్రతినిది, అక్టోబర్ 04 (ప్రజాగొంతుక) : విద్యార్థి దశ నుంచి ఎబివిపి, ఆర్.ఎస్.ఎస్ లో నేర్చుకున్న క్రమశిక్షణ, కార్యదీక్ష, జర్నలిస్ట్ గా 25 సంవత్సరాల ప్రయాణంలో తెలంగాణ మలిదశ ఉద్యమంలో తెలంగాణ జర్నలిస్ట్ ఫోరమ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా, జార్నలిస్టుల సంక్షేమం కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా, తన తల్లిదండ్రుల పేరుమీద నెలకొల్పిన బుచ్చమ్మోళ్ళ వెంకటమ్మ పరమయ్య మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గా పేద విద్యార్థులకు చేసిన సేవలు, తెలంగాణ సగర కులాన్ని జాగ ృతం చేయడంలో గత 11 సంవత్సరాలుగా నిర్విరామంగా చేస్తున్న సేవలను గుర్తించి అమెరిక క్యాలీపోర్నియా గ్లోబల్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ అవార్డ్ ను ప్రధానం చేసింది. దేశ రాజధాని ఢిల్లీ నోయిడా మయూరి విహార్ లోని హెూటల్ హాలిడే ఇన్ లో శనివారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రముఖ హాలీవుడ్ హీరో రాహుల్ రాయ్ చేతుల మీదుగా అవార్డును అందజేశారు. ఈ సందఠరేగా తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఉప్పరి శేఖర్ సగర కు సగర సంఘం రాష్ట్ర నాయకులు, జిల్లాల నాయకులు, బీసీ సంఘం నాయకులు శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు.

# శిల్పారామంలో అలరించిన నృత్య ప్రదర్శనలు



శేరిలింగంపల్లి ప్రతినిది, అక్టోబర్ 04 (ప్రజాగొంతుక) : మాదాపూర్ శిల్పారామంలో వారాంతపు సాంస్క ృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం బెంగళూరు నుండి విచ్చేసిన భరతనాట్య గురువును రాగిణి ఇయర్, రక్షిత రఘునాధన్ గారి శిష్య బ ృందం అమ్రితా, అనన్య, వైశిష్ట్య అనన్య అనూప్ శతాక్షి, అనివార్ధి, నక్షత్ర లు తమ ప్రదర్శనలో మల్లారి, తోదయమంగళం, పుష్పాంజలి, అలరిపు, నటేశకౌతం, రామనవరస, సాధించని, అలరులు కురియగా, శ్రీ సరస్వతి, భో శంభో, దశావతరం, తిల్లాన అంశాలను ప్రదర్శించి మెప్పించారు.

# మెదక్ ఎంపీకి దసరా శుభాకాంక్షలు తెలిపిన మంచి గిరీష్.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 4: మెదక్ జిల్లా. మనోరాబాద్ మండలం, పోతారం గ్రామానికి చెందిన బిజెపి యువ నాయకుడు, ఎంపీ మాధవనేని రఘునందన్ రావు ప్రియ శిష్యుడు, మనరాబాద్ బిజెపి మండల సోషల్ మీడియా కన్వీనర్ మంచి గిరీష్, మాధవనేని రఘునందన్ రావు గారిని వారి స్వగ ృహంలో కలిసి దసరా శుభాకాంక్షలు తెలపడం జరిగింది. అలాగే త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించడానికి అహర్నిశలు క ృషి చేస్తానని తెలపడం జరిగింది.

# ప్రజల్లోకి"కాంగ్రెస్ బాకీ కార్డు"

## కార్యక్రమానికి అధిక సంఖ్యలో రాగలరు






బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డిప్రజా గొంతుక ప్రతినిధి /శాయంపేట (అక్టోబర్ 4) : హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో ఇంటింటికి" కాంగ్రెస్ బాకీ కార్డు "ల పంపిణీ కార్యక్రమానికి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి హాజరవుతారని కావున బిఆర్ఎస్ నాయకులు మండల నాయకులు వివిధ మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు గ్రామ అధ్యక్షులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి తెలిపారు.

# మహిమగల కాలభైరవుడిని దర్శించుకున్న డీఎస్పీ





జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం అక్టోబర్ 4 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం రంగదామునిపల్లి గ్రామపంచాయతీ కి అనుసంధానంగా ఉన్న కోసన్నపల్లి గ్రామ చివారిలో ఒకవైపు కొండలు మరోవైపు చెరువు మధ్యలో కాలభైరవుని ఆలయం.చూసేందుకు కన్నుల పండుగ గా ఉందంటున్న డి ఎస్పీ రఘు చందన్ ఈ సందఠరేగా డి ఎస్పీ దంపతులు కాలభైరవుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు డీఎస్పీ కి శాలువ కప్పి సన్మానం చేశారు.పురాతనమైన కాలభైరవుని విగ్రహం వద్దకు తండోపా తండాలుగా భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటున్నారు.అంతేకాకుండా తాము కోరుకున్న కోరికలు నెరవేరుతున్నాయని మహిమ గల కాలభైరవుడు అని ఆలయం పూజారి సాయి క ృష? అన్నారు ఈ సందఠరేగా ఆలయ కమిటీ చైర్మన్ జెగిశెట్టి స్వామి మాట్లాడుతూ కాలభైరవుడు చాలా మహిమగల దేవుడని భక్తులు అధిక సంఖ్యలో వచ్చి కాలభైరవుని ఆశీస్సులు పొందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గొల్లపెల్లి మండలం ఎస్ ఐ క ృష? సాగర్ రెడ్డి పోలీస్ సిబ్బంది భక్తులు ప్రజలు పాల్గొన్నారు



# దుమ్ముగూడెం జడ్పిటిసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా సాగి శ్రీనివాసరాజు

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: దుమ్ముగూడెం మండల జడ్పిటిసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా బండిరేవు గ్రామానికి చెందిన సాగి. శ్రీనివాసరాజు( వాసురాజు) ను పార్టీ అధిష్టానం నిర?యం మేరకు భద్రాచలం డివిజన్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానే రామక ృష? ప్రకటించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం పార్టీ కార్యకర్తలు కలిసి పనిచేసి పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. శనివారం గంగోలు వివిఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తలు సమావేశంలో వారు అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందఠరేగా డివిజన్ నాయకులు మాట్లాడుతూ"రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేసిందని,అన్నదాత రైతన్న ఎరువులు సకాలంలో అందక అనేక ఇబ్బందులు పడుతుంటే పట్టించుకునే స్థితిలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి,మంత్రులు లేరని, కేసీఆర్ గారు చేపట్టిన సంక్షేమ పథకాలను తుంగలో తొక్కే పనిలో ఉన్నారని,తెలంగాణా రాష్ట్ర సంపదను దోచుకొని దాచుకొనే పనిలో కాంగ్రెస్ ప్రభుత్వం,మంత్రులు ఉన్నారని విమర్శించారు.మండలంలో బీఆర్ఎస్ పార్టీ తరుపున పోటీ చేస్తున్న జడ్పిటిసి, ఎంపీటీసీ. అభ్యర్థులను అత్యధిక మెజారిటీ గెలిపించి మండలంలో పార్టీ ఆధిపత్యాన్ని రుజువు చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో డివిజన్ నాయకులు జడ్పిటిసి అభ్యర్థి సాగి.శ్రీనివాసరాజు,మండల కన్వీనర్ కణితి రాముడు, కో కన్వీనర్ ఎండి. జానీ పాషా,మాజీ ఎంపీపీ రేసు.లక్ష్మీ,లీగల్ సెల్ అడ్వైజర్ కొత్త. మల్లేష్, పిఎసిఎస్ డైరెక్టర్ లు బొల్లి.వెంకటరావు,కాలువ.పూర?య్య, పిసోడి.వెంకటేష్, పార్టీ మాజీ మండల ఉపాధ్యక్షులు తునికి.కామేష్, అపకా.వీర్రాజు,సీనియర్. నాయకులు కొత్తూరు.సీతారామారావు,తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ నూతనడీజీపీని మర్యాదపూర్వకంగా కలిసిన మెదక్ ఎస్పీ శ్రీనివాసరావు.

ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి అక్టోబర్ 4) తెలంగాణ రాష్ట్రానికి కొత్త డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ)గా నియమితులైన శివధర్ రెడ్డిను మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు మర్యాదపూర్వకంగా కలసి డీజీపీకి పుష్పగుఛరే అందించి హ ృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సమావేశంలో మెదక్ జిల్లాలోని శాంతిభద్రతల పరిస్థితులు, నేర నియంత్రణ చర్యలు, నేర నిరోధక వ్యూహాలు మరియు పోలీసు విభాగం పనితీరుపై విస్త ృతంగా చర్చ జరిగింది. జిల్లా పోలీసు సిబ్బంది సామర్థ్యాన్ని పెంపొందించడానికి తీసుకోవాల్సిన చర్యలు, ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ ప్రజలకు మరింత సమర్థవంతమైన భద్రతా సేవలు అందించే దిశగా డీజీపీ సూచనలు చేశారు.ఎస్పీ శ్రీనివాసరావు మెదక్ జిల్లాలో పోలీసు విభాగం పనితీరును మరింత బలోపేతం చేయడంలో నూతన డీజీపీ మార్గదర్శకత్వం కీలకమని పేర్కొన్నారు. తెలంగాణ పోలీసు విభాగం ప్రజల భద్రత, శాంతి స్థాపన, నేరాల నియంత్రణలో ముందంజలో ఉండేలా క ృషి చేస్తామని తెలిపారు.




# కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: దుమ్ముగూడెం మండలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరమాచినేని వినీల్ ఆధ్వర్యంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆకుల లక్ష్మీపతి అధ్యక్షతన పర?శాల ఎంపీటీసీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పర?శాల, ఎంపీటీసీ పరిధిలో ముఖ్య కార్యకర్తలతో ఎన్నికల్లో పార్టీ తరపున నిలబడబోయే అభ్యర్థుల గెలుపు విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త క ృషి చేయాలని పార్టీ గెలుపు కోసం ఎంచుకునే వ్యూహాలు అమలులో జాగ్రత్త వహించాలని కార్యకర్తలతో చర్చించారు. కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీ, ఎంపీటీసీ, ఎంపీపీ స్థానాలు కైవసం చేసుకునే విధంగా ప్రతి కార్యకర్త క ృషి చేయాలని పర?శాల అభివ ృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని మండల అధ్యక్షుడు వీరమాచినేని వినీల్ అన్నారు. అనంతరం చిన్న నల్లబెల్లి, గౌరారం ఎంపీటీసీ పరిధిలలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తెల్లం హరిక ృష?, పర?శాల మాజీ ఎంపీటీసీ తెల్లం భీమరాజు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు కంగాల వెంకటేష్, జిల్లా మీడియా అండ్ కమ్యూనికేషన్ చైర్మన్ కనుబుద్ధి దేవా, మాజీ సర్పంచ్ సమ్మయ్య ,మట్ట నరసింహారావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్ది ప్రవీణ్,యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శి కారం నవీన్, కాంగ్రెస్ నాయకులు గోసంగి నరసింహారావు, కాగితాల శివక ృష? రెడ్డి, యాగ్గడి శ్రీనివాసరావు,రవి, దనగాం వంశీ, పర?శాల మాజీ ఉపాధ్యక్షులు సవలం భద్రయ్య మాజీ వార్డు మెంబర్లు వెంకటరమణ, పోడియం భద్రయ్య, చింత నరసింహారావు,మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానిక ఎనికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎంసీఎంసీ రూల్స్ ను తప్పక పాటించాలి

జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్లి ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి అక్టోబర్ 4 )స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎం సి ఎం సి (మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ) రూల్స్ ను తప్పక పాటించాలని జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారీ రాహుల్ రాజ్ అన్నారు.శనివారం కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా సమాచార ,పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో ఎంసీఎంసీ కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల సందఠరేగా ఎంసీఎంసీ ద్వారా చేపడుతున్న పనుల గురించి అడిగి తెలుసుకున్నారు.ఎం సి ఎం సి మీడియా కేంద్రంలో రిజిస్టర్లు, పలు రికార్డులను తనిఖీ చేశారు. ఐ డి ఓ సి లో నెలకొల్పిన కంట్రోల్ రూమ్ పరిశీలించారు. కంట్రోల్ రూమ్ లో ఫిర్యాదులను ఎలా పరిష్కరించాలో అధికారులకు సూచించారు. ఈ సందఠరేగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ మాట్లాడుతూ ..స్థానిక సంస్థల ఎన్నికల సందఠరేగా అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల సంఘం రూల్స్ ను పాటించాలని, రూల్స్ కు లోబడి అభ్యర్థులు పోటీ చేయాలన్నారు. ఎం సి ఎం సి లో పలు అనుమతులు పొంది తద్వారా ఎన్నికలకు ముందుకెళ్లాలని సూచించారు. ఎం సి ఎం సి లో ప్రకటనలు,మొదలగునవి ఎంసీఎంసీ ద్వారానే అభ్యర్థులు అనుమతి పొందాల్సిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, జిల్లా పౌర సంబంధాల అధికారి రామచంద్ర రాజు, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# మధిర మండలంలో పర్యటించనున్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి



ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర మండలంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించనున్నారు. ఆత్కూరు గ్రామంలో జరిగే జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా. కోట రాంబాబు వ్యక్తిగత సహాయకులు కంభంపాటి సురేష్ రిసెప్షన్ కు హాజరవనున్నారు. మరియు ఇతర కొన్ని కార్యక్రమాలకు హాజరవుతున్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# పాపన్నపేట మండల్ కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ లో చేరిక..





ప్రజాగొంతుక (పాపన్నపేట అక్టోబర్ 4) స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీల మోసాలకు విసిగిపోయి బీఆర్ఎస్ పార్టీలో చేరిన 30 మంది నాయకులు కార్యకర్తలు. మాజీ పిఏసీఎస్ డైరెక్టర్ తాడేపు మహిపాల్, నిరుడి సత్యం, సాయిబాబా, అడ్వకేట్ గొల్ల శ్రీనివాస్, గాలి మల్లేష్, మేకల మల్లయ్య, పి. కిషన్, గణపతి, వెంకటేష్ తోపాటు తదితరులు మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో మాజీమంత్రి హరీష్ రావు గారి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి హరీష్ రావు. ఈ సందరరేగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో మెదక్ జిల్లా జడ్పీ స్థానం బీఆర్ఎస్ కైవసం చేసుకోబోతుంది.అదే విధంగా ఉమ్మడి మెదక్ జిల్లాలోని అన్ని స్థానాల్లో గులాబీ జెండా ఎగురుతుంది. మెదక్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలు కైవసం చేసుకుంటాం. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి మోసం చేసింది. మరోసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో మోసం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నది. నమ్మి ఓటేసినందుకు నయవంచన చేసిండు రేవంత్ రెడ్డి. కాంగ్రెస్ 22 నెలల పాలనలో రోడ్డు మీద పడని వర్గమే లేదు. విద్యార్థుల నుండి వ ృద్ధుల దాకా, నిరుద్యోగుల నుండి ప్రభుత్వ ఉద్యోగుల వరకు అందర్నీ మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ. కేసీఆర్ గారు సంక్షేమానికి, అభివ ృద్ధికి ప్రాధాన్యమిచ్చి పరిపాలన చేస్తే రేవంత్ రెడ్డి చెత్త విధానాలు, అనాలోచిత నిర?యాలతో రాష్ట్రాన్ని సంక్షోభం లోకి నెట్టాడు. పాలన గాలికి వదిలి ఢిల్లీకి చక్కర్లు కొట్టడం తప్ప ఏడాదిన్నరగా చేసిన ఒక్క మంచి పని లేదు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల గ్రామపంచాయతీలు అస్తవ్యస్తంగా మారాయి. అత్యధిక కేంద్ర ప్రభుత్వ అవార్డులు సాధించిన తెలంగాణ గ్రామపంచాయతీలు నేడు నిధులు లేక విలవిల బోతున్నాయి. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతిని అటకెక్కించారు. పారిశుద్ధ్యం పడకేసింది. విష జ్వరాలు ప్రబలుతున్నాయి. అయినా ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సోది లేదు. కనీసం కేసీఆర్ ఇచ్చిన ట్రాక్టర్లలో డీజిల్ పోసే దిక్కులేదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గట్టి బుద్ధి చెప్పబోతున్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అందరూ ఎన్నికల కోసం కష్టపడి పని చేసి మరింత మంచి ఫలితాలు వచ్చేందుకు క ృషి చేయాలి. కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కంఠరెడ్డి. తిరుపతిరెడ్డి, పాపన్నపేట్ మండల పార్టీ అధ్యక్షులు విష?వర్ధన్ రెడ్డి, రైతుబంధు జిల్లా మాజీ అధ్యక్షులు సోములు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, మాజీ ఏడుపాయల దేవస్థానం చైర్మన్ లు బాల గౌడ్, విష?వర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచులు సంజీవరెడ్డి శ్రీనాథ్ రావు శ్రీనివాస్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలి

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట లోని సిపిఎం కార్యాలయంలో సిపిఎం పార్టీ బచ్చన్నపేట మండల కమిటీ సమావేశం మీన్నలాపురం ఎల్లయ్య అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ సీనియర్ నాయకులు బండకింది బాల నారాయణ గారు మాట్లాడుతూ ఈ బచ్చన్నపేట మండలంలో రాబోయే జెడ్పిటిసి ఎంపీటీసీ మరియు సర్పంచ్ వార్డ్ మెంబర్లను బచ్చన్నపేట మండల ప్రజలు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు ఈ బచ్చన్నపేట మండలంలో సిపిఎం పార్టీ అనేక ప్రజా సమస్యల పైన ఇళ్ల స్థలాల కోసం రేషన్ కార్డుల కోసం పింఛన్ల కోసం గ్రామాలలో వీధిలైట్ల కోసం డ్రైనేజీ సమస్యల పైన అంతర్గత రోడ్ల సమస్య పైనరైతాంగ సమస్యల పైన కూలీల సమస్యల పైన సంఘటిత అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పైన అనేక ప్రజా పోరాటాలను ఉద్యమాలు నడిపినటువంటి చరిత్ర సిపిఎం పార్టీకి ఉందని ఈ మండలంలో ప్రజలకు ఏ సమస్య వచ్చినా ముందుండి పరిష్కారం కోసం పని చేసిందని అలాంటి ప్రజా పోరాటాల ఉద్యమాలు చేసే సిపిఎం పార్టీని రాబోయే జెడ్పిటిసి ఎంపిటిసి సర్పంచు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులను ఓట్లు వేసి గెలిపించాలని మండల ప్రజలకు పిలుపునిచ్చారు ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల నాయకులు అన్నేబోయిన రాజు పర్వతం నరసింహులు ఇంజ ఎల్లయ్య బైరగోని బలరాములు మన్నే లక్ష్మి కల్పన పొన్నాల రాజవ్వ బోదాసు సుధాకర్ గజ్వేల్ రమేష్ బోడపట్ల బాలరాజు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారూ.

# కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి రేస్ లో.....

## కాంగ్రెస్ కు మెజార్టీ ఇచ్చినోల్లం..ఎంపిటిసి సీటు మాకే ఇవ్వాలి



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం గత ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి మండలం నుండి మెజార్టీ ఓట్లు వేసి గెలిపించిన గ్రామం గోపాల్ నగర్ గ్రామం అని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గణపురం నగేష్ అన్నారు. జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి గారి ఆదేశాల మేరకు ఎంపీటీసీ, జెడ్పిటిసి సీటు ఆశిస్తున్న అభ్యర్థుల నుండి దరఖాస్తులను గోపాల్ నగర్ గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షుడు గణపురం నాగేష్ స్వీకరించారు. ఎంపిటిసి అభ్యర్థులుగా గుట్ట డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడువల్లాలసత్యనారాయణ, మాజీ ఉపసర్పంచ్ వద్దీ ఎల్లయ్య, జెడ్పిటిసి అభ్యర్థిగా పర్వతం పద్మ దరఖాస్తులను అందించారు. అనంతరం వల్లల సత్యనారాయణ,వద్దీ ఎల్లయ్య, మాట్లాడుతూ గత ఎన్నికలలో ఎమ్మెల్యే ,ఎంపీ ఎన్నికలలో గోపాల్ నగర్ గ్రామ ప్రజలు ఓట్లు వేసి మెజార్టీ ఇవ్వడం జరిగిందని, కొమ్మూరి ప్రతాపరెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ గ్రామంలో మరింత బలోపేతం అయ్యిందని, ఎంపిటిసి స్థానం మాకు కేటాయించాలని వారు కోరారు.ఈ సందర్భంగా మంగళపల్లి కృష్ణమూర్తి, పస్తం పోచయ్య, జంపయ్య, గంగరబోయిన మహేందర్, చింతల కర్ణాకర్, గంగారబోయినా ఐలయ్య, నీల నవీన్, అనిల్ రెడ్డి ,బాపూ రెడ్డి, పిట్టల రాములు, కళ్యాణ్ రామ్, సోలా బాలరాజు, నాగభూషణం , సిరిపాటి సాయి తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్పార్టీలో 20కుటుంబాలు చేరిక



పినపాక - ప్రజా గొంతుక న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

పినపాక మండలం ఎల్చిరెడ్డిపల్లి అక్టోబర్/4 గ్రామానికి చెందిన 20 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. శనివారం ఏడూళ్లబయ్యారం క్రాస్‌రోడ్‌లో గల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు సమక్షంలో శనివారం చేరికలు జరిగాయి. సోడే సుధాకర్ ఆధ్వర్యంలో 20 కుటుంబాలు చేరాయి. ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పగడాల సతీష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి సత్తిబాబు, మాజీ ఎంపీపీ గుమ్మడి గాంధీ, మాజీ వైస్ ఎంపీపీ, దాట్ల వాసుబాబు, పిఏ సి ఎస్ చైర్మన్ రవివర్మ, ముఖ్య నాయకులు బుల్లిబాబు, బెడద సురేందర్, రాయల బాబు, ముక్కు వెంకటేశ్వరరెడ్డి, నాసర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# అవకాశం ఇవ్వండి ప్రజా సేవ చేస్తా...



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం తమ్మడపల్లి గ్రామానికి చెందిన మట్టి బాలరాజు చిన్న రామ చర్ల ఎంపిటిసి స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీకి దరఖాస్తు పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఉపాధ్యక్ష పదవిలో ఉంటూ, ప్రజాసేవ చేయడానికి తనకు ఎంపీటీసీ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానని కోరారు. ఎంపీటీసీ స్థానం ఏర్పడిన కానుంచి ఇప్పటివరకు కూడా తమ్మడపల్లి గ్రామంలో ఏ ఒక్కరికి కూడా ఇంతవరకు ఎంపీటీసీ అవకాశం రాలేదని ఎవరు పోటీ చేయలేదని ఇప్పుడు వచ్చిన ఈ అవకాశాన్ని తమ్మడపల్లి గ్రామానికి ఇచ్చి తనను ఎంపిటిసి అభ్యర్థిగా ప్రకటించాలని కోరారు. వచ్చిన ఈ అవకాశంతో ప్రజాసేవ చేయడానికి తాను ముందు ఉంటానని, కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా మండల ఇంచార్జ్ బండకింది హరిబాబు, ఎండి మసూద్, జంగిటి విద్యనాథ్, నర్రా మహేందర్ రెడ్డి, బొడిగం వెంకటరెడ్డి, మ్యకల రమేష్, మండల మాజీ అధ్యక్షుడు వంచ వెంకటరెడ్డి, చెరుకూరి శ్రీనివాస్, బొట్టు గణేష్ ,కంఠం కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (అక్టోబర్ 4) :హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాక గ్రామంలో శనివారం బిజెపి మండల అధ్యక్షులు నరహరిశెట్టి ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తలు సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి భూపాలపల్లి బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడు నూతల నిశిధర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కీర్తి రెడ్డి మాట్లాడుతూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ ఘన విజయాన్ని సాధించాలని, జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచులు మరియు వార్డు సభ్యుల స్థాయిలో అధిక సంఖ్యలో బీజేపీ అభ్యర్థులు గెలవాలనే లక్ష్యంతో ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను, ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఉపయోగపడే సంక్షేమ కార్యక్రమాలను వివరించి, బీజేపీ ప్రభుత్వంపై విశ్వాసం పెంచేలా పనిచేయాలని సూచించారు. గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయివరకు బీజేపీ బలపాటును మరింతగా పెంచాలని సూచించారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య, చదువు రామచంద్రారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు కోడపాక స్వరూప, జిల్లా ప్రధాన కార్యదర్శి తాడికొండ రవి కిరణ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ కానుగల నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి మామిడి విజయ్ ,మండల కార్యదర్శి మేకల సుమన్, జిల్లా నాయకులు గడ్డం రమేష్, మోత్కూరి సత్యనారాయణ,లడే శివ, మహిళా మోర్చా నాయకురాలు గాదె రమాదేవి సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి, బూత్ అధ్యక్షులు పున్నం సాంబయ్య, కొంగరీ సుధాకర్, గాదె సుధాకర్, ఎర్ర తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 20 లీటర్ల నాటు సారా పట్టివేత




ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (అక్టోబర్ 4) : హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని గంగిరేణి గూడెం గ్రామంలో 20 లీటర్ల గుడుంబా పట్టుకున్నట్టు ఎస్సై పరమేశ్వర్ తెలిపారు వివరాల్లోకి వెళితే గంగిరేణి గూడెం గ్రామంలో ఎస్సై పరమేశ్వర్ సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు గ్రామంలో బానోతు రమేష్ గుడుంబా అమ్ముతున్నట్లు తెలియడంతో వారి ఇంటికి వెళ్లి చూడగా రమేష్ గుడుంబా అమ్ముతూ కనిపించడంతో పంచనామా నిర్వహించి 20 లీటర్ల నాటు సారను స్వాధీనం చేసుకొని రమేష్ పై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నట్లు మండలంలోని చుట్టుపక్కల గ్రామాలలో ఎవరైనా గుడుంబా అమ్మితే తనకు తెలియజేయగలరని ఒకవేళ ఎవరైనా ప్రభుత్వ నిషేధిత గుడుంబా నమ్మినచో కఠిన చర్యలు, జైలు శిక్షలు తప్పవని ఎస్సై పరమేశ్వర్ సూచిస్తూ హెచ్చరించారు.